జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*


https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 5 సంచిక 104 | హైదరాబాద్, ఫిబ్రవరి 04 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన..

# మాట తప్పారు

ఢిల్లీ: కేంద్ర బడ్జెట్ రైతులను నిరాశ పరిచిందని భారత్ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయత్ అన్నారు. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. బడ్జెట్‌పై రైతులు చాలా ఆశలు పెట్టుకున్నారని, ఈ సారి కేంద్రం ఎంతో మేలు చేస్తుందని ఆశించారని, కానీ అవేం జరగలేదని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో బడ్జెట్‌లో రైతులకు జరిగిన అన్యాయంపై పాంప్లేట్స్ పంచుతామని, రెండు రాష్ట్రాల్లోనూ ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులను నిలదీయాలని రైతులను కోరుతామని రాకేశ్ తికాయత్ చెప్పారు. చెరుకు రైతుల నుంచి పంట కొనుగోలు చేశాక కేవలం పద్నాలుగు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తామని సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారని, కానీ ఈ చెల్లింపుల విషయంలో ఆలస్యం జరుగుతోందని రాకేశ్ తికాయత్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మాటతప్పారని, ఆయన అబద్దాలు చెప్పారని ఆరోపించారు. 14 రోజుల్లో చెరుకు రైతులకు డబ్బులు చెల్లిస్తామని చెప్పగా.. 11 నెలలు తర్వాత డబ్బులు వచ్చాయని చెప్పారు. యూపీ, హర్యానా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో అనేక మంది రైతులకు ఇప్పటికీ డబ్బులు రాలేదని, పైగా ఏ ఒక్కరికీ కనీస మద్దతు ధర అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఓట్ల అడగడానికి వచ్చే నాయకుల్ని నిలదీయండి**

ఎన్నికల సమయంలో తప్ప ఎప్పుడూ నాయకులు.. రైతుల్ని, ప్రజలను కలిసి సమస్యలు తీసుకోవడం లేదని రాకేశ్ తికాయత్ అన్నారు. ఈ సారి ఓట్లు అడగడానికి వచ్చే నాయకులను రైతులంతా నిలదీయాలని ఆయన కోరారు. "మీ సమస్యలను మీ భాషలోనే నాయకుల దృష్టికి తీసుకెళ్లండి" అని సూచించారు. (మిగతా 2లో..)

## శ్రీరామనుజాచార్యుల సహస్రాబ్ది ఉత్సవాలలో కేసీఆర్



హైదరాబాద్: ముచ్చింతల్‌లో సమతామూర్తి శ్రీరామనుజాచార్యుల సహస్రాబ్ది ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామివారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బృహత్తర కార్యక్రమం.. ఫిబ్రవరి 2 తేదిన ఆరంభమైన ఈ మహోత్సవం ఫిబ్రవరి 14 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. 13 రోజులపాటు జరిగే సహస్రాబ్ది సమారోహంలో భాగంగా యాగశాలలో జరగాల్సిన 1035 కుండాలతో శ్రీ లక్ష్మీనారాయణ యాగ కార్యక్రమం జరుగుతోంది. సహస్రాబ్ది సమారోహం వేడుకలో రెండో రోజు జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు. చినజీయర్ స్వామి ఆశ్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ విచ్చేశారు. సమతా క్షేత్రంలో మహోత్కృష్టమైన సహస్రకుండాత్మక శ్రీ లక్ష్మీనారాయణ యాగ మహాక్రతువులో సీఎం పాల్గొంటారు. ఈ సందర్భంగా శ్రీరామనగరాన్ని పరిశీలించారు కేసీఆర్. 216 అడుగుల శ్రీరామానుజుల విగ్రహాన్ని ఆయన సందర్శించారు. సీఎం కేసీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికారు రుత్వికులు. సీఎంతో పాటు చినజీయర్ స్వామి, మైహోమ్ అధినేత రామేశ్వరరావు ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నడుచుకుంటూ సెక్యూరిటీ సెంటర్‌కు వెళ్లారు. ఇలాంటి శాంతి సందేశం జాతికి, యావత్ దేశానికి అవసరమని సీఎం కేసీఆర్ అన్నారు. కాగా ఈ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే రోజా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు. కాగా, ముచ్చింతల్‌లో సమతామూర్తి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ హాజరు కానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్ష లో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,పోలీసు ఉన్నత అధికారులు పాల్గొన్నారు. సమతామూర్తి విగ్రహ ప్రాంగణానికి ముందు పార్కింగ్ ఏరియాకు ఎదురుగా ఉన్న భవనంలో ఏర్పాటు చేసిన పోలీసుల కమాండ్ కంట్రోల్ రూంను సీఎం పరిశీలించారు.

## బీజింగ్ వింటర్ ఒలింపిక్స్‌ని బాయ్‌కాట్ చేసిన ఇండియా




బీజింగ్ :బీజింగ్ లో జరిగే వింటర్ ఒలింపిక్స్ ను బాయ్ కాట్ చేసింది భారత్. ఒలింపిక్స్ ప్రారంభోత్సవానికి కానీ, ముగింపు వేడుకలకు కానీ ఇండియా? తరపున రాయబారి హాజరు కాబోరని మినిస్ట్రీ ఆఫ్? ఎక్స్?టర్నల్? అఫైర్స్? అధికార ప్రతినిధి అరిందమ్? బాగ్చయోన్? తెలిపారు. 2022 వింటర్ ఒలింపిక్స్ కు గాల్వాన్ సైనికుడిని టార్చ్ బేరర్‌గా చైనా తయారు చేస్తుందన్న నివేదికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఒలింపిక్స్ ను చైనా రాజకీయం చేయడానికి ఎంచుకోవడం విచారకరమన్నారు. గతేడాది జూన్‌లో గాల్వాన్ లోయలో భారత బలగాలపై దాడి చేసేందుకు ప్రయత్నించినప్పుడు క్విఫాబావోని ఇండియన్? సోల్జర్స్? పట్టుకున్నారని ఓ? వార్తా సంస్థ ఇన్వెస్టిగేషన్? రిపోర్ట్?లో తెలిపింది. ఆ నివేదిక ప్రకారం.. గతేడాది జూన్ 15-16 తేదీల మధ్య చీకట్లో గాల్వాన్ నదిని దాటడానికి 38 మంది చైనా సైనికులు ప్రయత్నించారు. (మిగతా 2లో..)






## పేదలకు అందుబాటులోకి వచ్చిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు..

### ఖైరతాబాద్‌లో లబ్ధిదారులకు ఇళ్ళను అందజేసిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణాలో డబుల్ బెడ్‌రూం ఇళ్లుపట్టాలెక్కుతున్నాయి. కంప్లీట్ అయిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తోంది సర్కార్. ఖైరతాబాద్‌లో 210 ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు మంత్రి కేటీఆర్. తాజాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నడిబొడ్డున పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందుబాటులోకి వచ్చాయి. ఖైరతాబాద్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రారంభించారు మంత్రి కేటీఆర్. దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ మహా నగరంలో9 వేల 714 కోట్ల రూపాయల వ్యయంతో ఇళ్లను నిర్మించామన్నారు మంత్రి కేటీఆర్. పెద్ద ఎత్తున ఇళ్లు నిర్మించి.. పేదలు ఒక్క పైసా కూడా చెల్లించకుండా ఉచితంగా 50 లక్షల విలువజేసే ఇంటిని అప్పగిస్తున్నామన్నారు. (మిగతా 2లో..)





## ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేదిలేదు!


హైదరాబాద్: దేశంలో నరేంద్ర మోడీ రాజ్యాంగం నడుస్తోంది, అంబేద్కర్ రాజ్యాంగం కాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దుయ్యబట్టారు. (మిగతా 2లో..)

## యూపీలో అసదుద్దీన్ ఒవైసీ కాన్వాయ్‌పై కాల్పులు..

### మూడు నుంచి నాలుగు రౌండ్లు ఫైరింగ్



యూపీ: యూపీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కాన్వాయ్‌పై కాల్పులు జరిగాయి. ఈ ఫైరింగ్‌లో ఆయనకెలాంటి ప్రమాదం వాటిల్లలేదు. ఒవైసీ ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని ఓ కారు మాత్రం పంక్చరైంది. నాలుగు రౌండ్లు కాల్పులు జరిగినట్టు భావిస్తున్నారు. మీరట్ నుంచి తిరిగి వస్తుండగా.. ఈ కాల్పులు జరిగాయి. కాల్పుల విషయాన్ని ధ్రువీకరించారు ఒవైసీ అసదుద్దీన్. యూపీ ఎన్నికల్లో పలు స్థానాల్లో పోటీ చేస్తోంది. తమ పార్టీ అభ్యర్థుల తరఫున ముమ్మర ప్రచారం చేస్తున్నారు ఒవైసీ అసదుద్దీన్. ఎస్పీ, బీజేపీ)లపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఈ క్రమంలో ఒవైసీ కాన్వాయ్‌పై దాడి జరగడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చిజారసీ టోల్ ప్లాజా వద్ద ఒవైసీ కాన్వాయ్‌పై ఈ దాడి జరిగింది.





## ప్రివిలేజ్ కమిటీ ముందు హాజరైన తెలంగాణ పోలీసు అధికారులు..

### బండి సంజయ్ అరెస్టుపై వివరణ..

హైదరాబాద్: బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అరెస్ట్ వ్యవహారంలో కరీంనగర్ సీపీ సహా ఇతర పోలీసు సిబ్బంది ప్రివిలేజ్ కమిటీ ముందు హాజరయ్యారు. ప్రివిలేజ్ కమిటీ ఎదుట కరీంనగర్ సీపీ సత్యనారాయణతో పాటు మరికొందరు పోలీసు అధికారులు హాజరయ్యారు. వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి రవి గుప్తా సైతం ఉన్నాట్లుగా సమాచారం. బీజేపీ ఎంపీ బండి సంజయ్ అరెస్ట్ వ్యవహారంపై వివరణ ఇస్తున్నట్లుగా సమాచారం. కాగా, ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో.. కమిటీ (మిగతా 2లో..)

# గంజాయి ఇతర మత్తు పదార్ధాలు నిర్మూలనకు కృషి చేస్తామని ప్రమాణం చేయించిన ఎస్ఐ భూమేష్



మందమర్రి ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిది: గంజాయి రహిత మందమర్రి గా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎస్ ఐ భూమేష్ కోరారు. రామగుండం పోలీస్ కమీషనర్ సిపి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సభ్ డివిజన్ పరిదిలో గురువారం మందమర్రి పోలీసుల ఆద్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిదిలోని మార్కెట్ సెంటర్‌లో యువత, విద్యార్ధులకు, ఆటో డ్రైవర్‌లకు నిషేదిత డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్దాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా ఎస్ ఐ భూమేష్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రతీ చోట రహస్యంగా తనిఖీలు చేస్తూ గంజాయి సాగును, గంజాయి సేవించే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. గంజాయి సాగు చేసినా , అమ్మినా, వినయోగించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నిషేదిత మత్తు వ్యసనాలకు బానిసలై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి వంటి మరక ద్రవ్యాలు వినియోగించడం వల్ల వారి మానసిక వ్యవస్త దెబ్బతింటుందని ఆత్మహత్యలకు పాల్పడతారని ఆయన అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా తమకు ఇష్టమైన రంగాల్లో రాణించాలని ఎస్ ఐ భూమేష్ కోరారు. మత్తు పదార్దాలను అరికట్టడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని యువత, విద్యార్ధుల కదలికలపై తల్లిదండ్రులు గమనించాలని తమ ప్రాంతాలలో ఎవరకైనా గంజాయి సాగు చేసినా అమ్మినా వినియోగించినా పోలీసులకు సమాచారం అందించి తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం అవగాహనా సదస్సుకు హాజరైన వారి అందరితో మందమర్రి ని నేషేద రహిత మందమర్రి కి కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేయించినారు. అనంతరం ఆటో స్టాండ్ వద్ద గంజాయి నిర్మూలనా స్టిక్కర్లను ఎస్ ఐ భూమేష్ ఆవిష్కరించారు. ఆటోలక అంటించి మద్యానికి బానిసలు కావద్దని ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, యువకులు, ఆటోడ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆళ్ళపాడు గ్రామంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ డే కార్యక్రమం



బోనకల్, ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మర్రి తిరుపతిరావు అధ్యక్ష తన (వి హెచ్ ఎస్ ఎన్ డి) విలేజ్ హెల్త్ శానిటేషన్ డే సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో అంగన్వాడీ ఆశా, వివో ఏ లు పాల్గొని గ్రామం లోని ప్రతి రోజూ జరిగే కార్యక్రమాలు ఆశా కార్యకర్తలు ద్వారా హెల్తు సర్వే లు జరిగే విధంగా చర్యలు తిసుకుని ఏ విధ మైన ఆరోగ్య సమస్య లను గుర్తించి సమస్యలను పభుత్వ ఆసుపత్రి కి చేరేలా గర్భిణీ స్త్రీలు లను అంగన్వాడీ స్కూలు కు లింక్ చేసి అంగన్వాడీ స్కూలు లో గర్భిణీ స్త్రీలకు ప్రతి నేల వారికి ఇచ్చే పోషక ఆహార పదార్థాలను గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అందేవిధంగా చూడాలని వారిపట్ల చొరవ చూపాలని సరిఅయిన జాగ్రత్తలు తీసుకోవాలని కొరారు. వివో ఏ లు డ్వాక్రా మహిళలకు జరిగే గ్రూప్ మీ టీంగుల ద్వారా వారి ఆరోగ్యపరిస్థితి ని తేలుసు కోని వారికి శిక్షణ రూపంలో అవగాహన కల్పించాలని, మూడు శాఖలు లింక్ చేసుకోని పనిచేయాలని ప్రతి నేల జరిగే సమావేశంలో చర్చించుకోని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చి దిద్దాలని సర్పంచ్ మర్రి తిరుపతిరావు కొరారు. అనంతరం కె వి ఎం జెడ్ పి ఎస్ స్కూల్ నందు 15 సంవత్సరాలు దాటిన పిల్లలకు గ్రామంలో మీగిలిన వారికి 2వ డోస్ కరోనా వ్యాక్సిన్ వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఏఎన్ఎం తిరుపతమ్మ , హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు రమేష్, పంచాయతీ కార్యదర్శి పరశు రామ్, అంగన్వాడీ టీచర్లు పద్మ, హుస్సేన్ బీ, గౌరమ్మ, ఆశా కార్యకర్తలు కళావతి, రత్నకుమారి పంచాయతీ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

## కేసీఆర్ భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలి : భీం ఆర్మీ రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :భారత రాజ్యాంగం మార్చాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో భీం ఆర్మీ నాయకుల తో కలిసి ఆయన మాట్లాడుతూ వేలాది సంవత్సరాలుగా బానిసలుగా బతుకుతున్న సమాజాన్ని బానిస సంకెళ్ళ నుండి బంధ విముక్తులు చేయడమే లక్ష్యంగా రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న అంబేద్కర్ ను కించపరిచేలా, రాజ్యాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపహాస్యం చేస్తున్నాయన్నారు.రాజ్యాంగ బద్ధమైన హొదాలో ఉండి ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడడమే ఇందుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్న అధికార పార్టీ దళిత ఎం ఎల్ ఏ లు,ఎం ఎల్ సి లు ఎందుకు ముఖ్యమంత్రి ని నిలదీయట్లేదన్నారు.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్న మాటలు నీటిమూటలేనా అన్నారు.విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, ఎం ఎల్ ఏ జీవన్ రెడ్డి రాజ్యాంగం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశ వ్యాప్తంగా భీం ఆర్మీ పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీ ఆయాస్,నాయకులు సూరారపు పరీక్షణ్, చలపతి, రమేష్ మోడీ,హనుమంతరావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ



జగిత్యాల, ఫిబ్రవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలో ఇటీవల మరణించిన జగిత్యాల జిల్లా దిశ స్టాఫ్ రిపోర్టర్ చిట్ల సుధీర్ ఎలగందుల సత్తమ్మ బండి రాధకిషన్ రిటైర్డ్ ప్రిన్సిపల్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలియజేశారు. పట్టణానికి చెందిన జవ్వాజి సత్యనారాయణ ఆత్మహత్య చేసుకొని మరణించడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదర్చారు. ఆయన వెంట గట్టు సతీష్ కొలగాని సత్యం రంగు గోపాల్ చేటుపెల్లి సుధాకర్ దయాల మల్లారెడ్డి గడ్డం లక్ష్మీపతి కోరుకంటి రాము డబ్బుగొట్టు గోవర్ధన్ వేముల శంకర్ తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ సీఎం పదవికి రాజీనామా చేయాలి



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 03 (ప్రజాపాలన, ప్రతినిధి) : సీఎం కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని, భారత రాజ్యాంగాన్ని మార్చాలని నేనే ముందుండి చాలా పెడతాం అని, అగ్రవర్ణ అహంకారపూరిత వాక్యాలకు నిరసనగా డిమాండ్ చేస్తూ గురువారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దళిత బహుజనులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ తో పది రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, ఇట్టి నిరసన కార్యక్రమంలో భాగంగా నేడు 4 వ తేదీన దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి దళిత బహుజనులు అంబేద్కర్ వాదులు ప్రతి ఒక్కరు 11 గంటలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి అంజన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు రేగుంట సాగర్, ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్, చాపిడి సురేష్,ప్రభాకర్, మురళి,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరికి దళితబంధు: జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి




మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 3, ప్రజాపాలన :దళితుల అభ్యున్నతి, అభివృద్ధికి ఆర్థికంగా చేయూతనందించే దిశగా ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, జిల్లాలో అర్హత గల ప్రతి లబ్దిదారునికి దళిత బంధు అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్ కలిసి రెవెన్యూ అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళిత బంధు పథకంలో భాగంగా శాసనసభ్యుల పరిధిలో అర్హులైన దళిత అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గం నుండి 100 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. అనంతరం ఎంపికైన అభ్యర్థుల జాబితాను బ్యాంకర్లకు అందజేయడం జరుగుతుందని తెలిపారు., అభ్యర్థులు ఆధార్ కార్డు, ఆదాయ, కులం, నివాస ధృవీకరణ పత్రాల, రేషన్కార్డు, ఓటరు గుర్తింపు కార్డులు, పాస్ ఫొటోలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. దళిత బంధు పథకంలో 9 లక్షల 90 వేల రూపాయలు లబ్దిదారులకు, 10 వేల రూపాయలు దళిత రక్షణ నిధి పేరిట జమ చేయడం జరిగిందని, ఈ నిధుల వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నియోజకవర్గాల వారిగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఈ నెల 7వ తేదీ లోగా అర్హులైన లబ్ధిదారుల జాబితా తయారు చేసి అందించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత గల వారు దళారులను నమ్మి మోసపోవద్దని, ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రాజస్వ మండల అధికారులతో దళిత బంధుపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గాల వారిగా అందిన లబ్దిదారుల జాబితాను ప్రత్యేక అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి దళిత బంధు ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వేణు, శ్యామలాదేవి, లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలిరాజు, వివిధ బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18 నుండి గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 3, ప్రజాపాలన :జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలో ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ప్రజలందరు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జాతర సంబంధిత గోడప్రతులను ఆదివాసీ నాయకోడ్ సేవా సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18న గోదావరి జలాల సేకరణ, 19న భీమన్న, పోచమ్మ తల్లి, గాంధారి ఖిల్లా మైసమ్మ తల్లి పూజలు, 20న జాతర, దర్బార్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత కరోనా పరిస్థితులలో భక్తులు కొవిడ్ నిబంధనలు పాటిస్తూ హాజరై శాంతియుత వాతావరణంలో జాతర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకోపోడ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేశినేని రాజన్న, జిల్లా అధ్యక్షులు రాజ్కుమార్, రాష్ట్ర, జిల్లా నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు




కాగజ్ నగర్ ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో గంజాయి,మాదకద్రవ్యాలు సాగు,వినియోగ నివారణ ను అరికట్టాలని సిఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు ఇతర ప్రజా ప్రతినిధులతో పోలీస్ స్టేషన్ ఆవరణలో కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్ మరియు సీఐ రవీందర్ ఆధ్వర్యంలో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో సీఐ మాట్లాడుతూ గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు వల్ల జరిగే నష్టాలను వివరించారు. కొంతమంది సులువుగా డబ్బులు సంపాదించుటకు కొనుటకు గంజాయి పెంపక%శీ% మరియు స్మగ్లింగ్ చేస్తున్నారు. అలాంటి వారు ఎవరైనా మీ ప్రాంతాల్లో ఉన్నట్లు అయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన గంజాయి,మాదకద్రవ్యాలు స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశం లో కాగజ్ నగర్ ఎస్ ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేదీలేదు!

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగంపై చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందన్నారు. బీసీ ప్రధానిగా ఉండి కూడా బీసీ మంత్రిత్వశాఖను పెట్టకపోవడం శోచనీయమని మంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వల్ల కనీసం ఉద్యోగులకు సైతం ఉపయోగం లేదన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై బీజేపీ-కాంగ్రెస్ కుక్కల్లా మొరుగుతున్నారని ఘాటుగా స్పందించారు మంత్రి తలసాని. అటల్ బిహారీ వాజ్‌పాయి బీజేపీలో భాగస్వామ్యం కాదా? ఎందుకు రాజ్యాంగ పునర్పరిశీలన కోసం కమిషన్ ఎందుకు వేశారని మంత్రి ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఇచ్చింది ఏంటో చెప్పాలని నిలదీశారు.అంబేద్కర్‌ను కించపరిచిన అరుణ్ శౌరి లాంటి వ్యక్తులకు మంత్రి పదవులు బీజేపీ ఇచ్చింది వాస్తవం కాదా? అన్న మంత్రి తలసాని.. బీజేపీ-కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో రాష్ట్రానికి రావల్సిన నిధులపై నిలదీయాలన్నారు.రాజ్యాంగ సవరణ కావాలని ముఖ్యమంత్రి అడిగితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. అంబేద్కర్ నిజమైన వారసులం టీఆర్ఎస్ పార్టీ కాబట్టే.. సబ్ ప్లాన్, దళితబంధు తెచ్చామన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక లక్ష రూపాయలైనా ఖర్చు చేయలేదన్నారు. సోషల్ మీడియా ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు.. ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని .కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ నుంచి కేంద్రంలో మంత్రిగా ఉండి రాష్ట్రానికి తెచ్చింది ఏంటి? రాష్ట్ర బీజేపీ నేతలకు దమ్ము ఉంటే ప్రధాని ఇంటిముందు ధర్నా చేయాలన్నారు. రాష్ట్రానికి ప్రయోజనాలు తెస్తే బీజేపీ ఎంపిలను ఎయిర్ పోర్ట్ నుంచి ఘనంగా స్వాగతం పలుకుతామన్నారు.

## బీజింగ్ వింటర్ ఒలింపిక్స్‌ని బాయ్‌కాట్ చేసిన ఇండియా

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడు భారత, చైనా దళాల మధ్య పోరాటం జరిగింది. భారత బలగాలపై దాడికి పాల్పడ్డ? చైనా దళానికి క్వి ఫాబావో నాయకత్వం వహించాడు. ఈ సందర్భంగా జరిగిన పోరాటంలో గాల్వాన్ వ్యాలీలో మోహరించిన భారత బలగాల్లో స్నో లెపార్డ్ అయిన కల్నల్ సంతోష్ బాబు ఈ ఆపరేషన్ లో చనిపోయారు.

## పేదలకు అందుబాటులోకి వచ్చిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు..

(మొదటి పేజీ తరువాయి)

కొల్లూరులో ఒకేచోట 15,640 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించామని తెలిపారు. వారం రోజుల్లో కొల్లూరులోని ఇండ్లను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 18 వేల కోట్లతో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్వహణ బాధ్యత లబ్ధిదారులదేనని చెప్పారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ కోసం 100 కోట్ల విలువచేసే స్థలం కేటాయించామన్నారు.ఇందిరానగర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఐదంతస్తుల్లో 5 బ్లాక్‌ల్లో నిర్మించారు. సీసీ రోడ్డు, తాగునీరు, 7 లిఫ్టులు, 7 షాపులు, డ్రైనేజీ కాలువ వంటి అన్ని మౌలిక వసతులను కల్పించారు. ఖాళీ స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పచ్చని మొక్కలునాటి సుందరీకరణ పనులు చేపట్టారు.

## ప్రివిలేజ్ కమిటీ ముందు హాజరైన తెలంగాణ పోలీసు అధికారులు..

(మొదటి పేజీ తరువాయి)

సమావేశానికి హాజరుకాలేమని రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి, సీఎస్ సోమేష్ కుమార్ తెలిపారు. దీంతో ప్రివిలేజ్ కమిటీ అనుమతి మంజూరు చేసినట్టు తెలుస్తోంది.జనవరి 2వ తేదీన ఉద్యోగుల సమస్యలపై దీక్ష చేపట్టిన బండి సంజయ్ ఆఫీసులోకి వెళ్లి అరెస్టు చేయడంపై ఆయన లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఎంపీగా ఉన్న తన విధులకు అడ్డుతగిలి, తనపై దాడి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. తన పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును వివరిస్తూ అక్రమంగా అరెస్టు చేశారంటూ ఫిర్యాదు చేశారు.ఢిల్లీలో ప్రివిలేజ్ కమిటీ ముందు హాజరై పూర్తి వివరాలు అందించారు బండి సంజయ్. తన ఇంటిపై పోలీసులు దౌర్జన్యం, అరెస్టును తెలంగాణ హైకోర్టు తప్పుపట్టిన విషయాన్ని కమిటీ దృష్టికి తీసుకెళ్లారు.తనను వెంటనే విడుదల చేయాలని హైకోర్టు ఆదేశించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరీంనగర్ సీపీ సత్యనారాయణ, ఇతర పోలీసులు తనపై దాడి చేయడం ఇది రెండోసారన్నది బండి సంజయ్ ఆవేదన.

## మాట తప్పారు

(మొదటి పేజీ తరువాయి)

**రైతులపై ప్రతీకారం తీర్చుకునేందుకు..**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన అగ్రి చట్టాలకు వ్యతిరేకంగా దాదాపు ఏడాది పైగా పోరాడిన రైతులపై ఈ బడ్జెట్ ద్వారా ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రయత్నం చేశారని స్వరాజ్ ఇండియా అధ్యక్షుడు యోగేంద్ర యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరిస్తోందని, అందుకే అలాంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ఆయన మండిపడ్డారు. ఏడేళ్లుగా బీజేపీ అధికారంలో ఉన్నా.. ఆ పార్టీ హామీ ఇచ్చినట్లుగా రైతుల ఆదాయం రెట్టింపు కాలేదని అన్నారు. వ్యవసాయ రంగానికి కేంద్ర బడ్జెట్‌లో పెట్టిన కేటాయింపులు.. కేవలం రైతుల పండించే పంట కొనుగోలుకే సరిపోతాయని, వాస్తవానికి రైతుకు బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారని యోగేంద్ర అన్నారు.

## టీయూడబ్ల్యూజే మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ కు సన్మానం



కాగజ్ నగర్ ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (ఐజేయూ) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చిన సందర్భంగా టీయూడబ్ల్యూజే కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ , జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, జిల్లా కోశాధికారి ఆడప సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రామేశ్వర్, నాయకులు సురేష్, రాకేష్, కుమార్ మన తెలంగాణ పాత్రికేయులు తదితరులు ఉన్నారు.

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి వార్తలు

### జై భీం

పూలే అంబెద్కర్ రాజ్యాధికార సమితిఈ దిగువ తెలిపిన అనుబంధ సంఘాలను ఏర్పాటు చేస్తుంది.

1 అభ్యుదయవాదులు సంఘం
2స్త్రీల సంఘం
3యువజన సంఘం
4 రిటైర్డ్ ఉద్యోగుల సంఘం
5 ఎన్జీవోల సంఘం
6కార్మికుల సంఘం
7 డాక్టర్ సంఘం
8 లాయర్ల సంఘం
9 ఇంజనీర్ సంఘం
10.ఉద్యోగస్తుల సంఘం
11.రిటైర్డ్ టీచర్ సంఘం
12.ఆటో రిక్షా సంఘం సంఘం
13 లారీల సంఘం
14 కార్ల సంఘం
15భవన కార్మిక సంఘం
16 పూలే యువజన సంఘాలు
17 అంబేద్కర్ యువజన సంఘాలు
18 సావిత్రిబాయి సంఘాలు
19 బాడీ డోనర్స్ ఆర్గనైజేషన్స్
20 ఆర్టి ఐ యాక్టివిటీస్ సంఘాలు
21 సాంస్కృతిక సంఘాలు
22 కవులు రచయితల సంఘాలు
23.హ్యూమన్ రైట్స్ సంఘాలు
24 వ్యాపారవేత్తల సంఘాలు
25.%చీ=× ఖిఅస్త్రుశ్రీబ
%26 సోషల్ మీడియా విభాగం 27.వ్యవసాయ దారుల విభాగం
28.వ్యవసాయ కూలీల విభాగం 29.ట్రాన్స్ జెండర్ విభాగము
30 ఫిజికల్లీ చాలెన్జ్ విభాగాలు
31.ఎక్స్ సర్వీస్ మెన్ విభాగము 32.బ్లడ్ డోనర్స్ విభాగం
33.సంచార జీవుల విభాగం

ఇంకా కొన్ని అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయబడును.

**శివ భాగ్య రావు బహుజన**
**నేషనల్ కన్వీనర్**
**పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి**
**జై పూలే జై బహుజన జై భారత్**

## రాజ్యాంగాన్ని అవమానించిన సీఎం కెసిఆర్ కు పాలించే రాజ్యాధికారం లేదు: కాంగ్రెస్



జగిత్యాల, ఫిబ్రవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి): రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని ఉన్నత పదవిలో ఉండి సీఎం కేసీఆర్ రాజ్యాంగం మార్చాలని అనడం యావత్ దేశాన్ని దళిత బహుజన సంఘాలను అవమానించడంతో జగిత్యాల తహశీల్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాజ్యాంగాన్ని అవమానించిన సీఎం కేసీఆర్ కు రాష్ట్రాన్ని పాలించే అధికారం నైతిక హక్కు లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండ శంకర్ గాజుల రాజేందర్ అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. రాజ్యాంగం ద్వారానే తెలంగాణ ఆవిర్భావం అయిన విషయం మర్చిపోయారా సీఎం కేసీఆర్ కభార్ధార్ అని హెచ్చరించారు. కేసీఆర్ చేసిన వాక్యలను నిరసిస్తూ బాబాసాహెబ్ అంభేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని మాలీన పరిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండభాస్కర్ రెడ్డి కౌన్సిలర్ నక్క జీవన్ అల్లాల రమేష్ రావు ధర రమేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యకుడు గుండ మధు బాపురెడ్డి తోట నరేశ్ విద్యార్థి నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బుద్ధి తెచ్చుకొని మాటలను వెనక్కి తీసుకోవాలి..

**బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి రామారావు..**



తల్లాడ, ఫిబ్రవరి 3 (ప్రజాపాలన న్యూస్): భారత రాజ్యాంగాన్ని మార్చాలని వ్యాఖ్యానించిన కేసీఆర్, బుద్ధి తెచ్చుకుని తన మాటలను వెనక్కి తీసుకోవాలని బీజేపీ తల్లాడ మండల అధ్యక్షులు అవతి రామారావు డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడిన కెసిఆర్ వ్యాఖ్యలకు నిరసనగా ఆ పార్టీ ఆధ్వర్యంలో తల్లాడలోని అంబేద్కర్ విగ్రహాన్ని పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడటం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేజావత్ బాలాజీ నాయక్, వాడవల్లి నాగేశ్వరరావు, గొల్లమందల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల నియంత్రణ పై అవగాహన సదస్సు



ఫిబ్రవరి3. క్యాతనపల్లి. ప్రజాపాలన ప్రతినిధి : క్యాతన పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల రాజీవ్ చౌక్ మార్కెట్ ఏరియా లో రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో యువతకు నిషేధిత డ్రగ్స్ గంజాయి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిసలై తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు,మన తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారు కానీ పిల్లలు చెడు మార్గంలో పడి వారి ఆశలపై నీరు కారుస్తున్నారు అని అన్నారు,యువత వాళ్ల ఇష్టమైన రంగాలలో క్రీడలే కావచ్చు , లలిత కళలు కావచ్చు నచ్చిన రంగాన్ని ఎన్నుకొని నిరంతరం సాధన చేస్తే మంచి ప్రయోజకులు కాగలరని పేర్కొన్నారు, కొంతమంది యువకులు గంజాయి మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని మా దృష్టికి వచ్చింది, ఇకపై ఎవరైనా గంజాయి సేవించినట్లు తెలిసినా గంజాయి సాగు చేసిన గంజాయ్ నిల్వ ఉంచిన రవాణా చేసిన చేసినట్టు మా దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు, వీటిపై ఎవరికైనా సమాచారం ఉంటే 100కు డయల్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు అంతేకాకుండా వారికి తగిన పారితోషికం కూడా ఇవ్వబడును అని తెలియజేశారు, ఎవరైనా ఇంటి స్థలం లో కానీ పొలాల్లో కానీ అసైన్డ్ భూముల్లో కానీ గంజాయి మొక్కలను పెంచినట్టు తెలిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు, గంజాయ్ , మాదక ద్రవ్యాలు అరికట్టడం పై పోలీసులకే కాక ప్రజలలో కూడ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి మాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్. ఐ. రషీద్. గన్ మెన్ జంగు. రవి. రవుఫ్. పోషమల్లు. వెంకటేశ్. ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ను గద్దె దించాలి..

**యస్.పి కోఆర్డినేటర్ ఏపూరి..**



తల్లాడ, ఫిబ్రవరి 3 (ప్రజాపాలన న్యూస్):సీఎం కేసీఆర్ ను ఆ పదవి నుండి గద్దె దించాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు.గురువారం తల్లాడ, తెలగవరం, గొల్లగూడెం, అన్నారుగూడెంలో కేసీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా అంబేడ్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసారు. బహిరంగ క్షమాపణలు చెప్పే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపినిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇస్నేపల్లి అశోక్, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి రామారావు, కోట వంశీ, ఇస్నేపల్లి వీరయ్య, ఇస్నపల్లి లక్ష్మణ రావు, ఇస్నపల్లి నర్సింహారావు, జి నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్తకంఠంతో కేసీఆర్ అహంకార ధోరణిని ఖండిస్తున్నా: మండల బిజెపి నాయకులు



బోనకల్, ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు భారత రాజ్యాంగం పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఎంతో దుమారం రేపిన సంగతి తెలిసిందే, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ సూచన మేరకు బోనకల్ మండలం రావినూతల గ్రామంలో బిజెపి భీమ్ దీక్ష చేపట్టడం జరిగింది. కెసిఆర్ అహంకార మాటలతో మైల పడిపోయిన అంబేద్కర్ శోభను బిజెపి నాయకులు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి నాయకులు ముక్తకంఠంతో కెసిఆర్ అహంకార ధోరణి నిరంకుశ పాలను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, బిజెపి యువనేత ఎన్ఆర్ఐ బీపీ నాయక్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు, ఓబీసీ జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి జంపాల రవి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కారంగుల మురళి, బీజేవైఎం మండల అధ్యక్షులు కాలా సాని పరశురాం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను మార్చే రోజులు దగ్గర పడ్డాయి

**బిజెపి మండల అధ్యక్షుడు గోలి చందు**



జన్నారం రూరల్, ఫిబ్రవరి 03 , ప్రజాపాలన:ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చాలని అంబెద్కర్ ను అగౌరపరిచేలా వ్యాఖ్యలు చేశారని ,ఐతే తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను మార్చేందుకు రోజులు దగ్గర పడ్డాయని బిజెపి మండల అధ్యక్షుడు గోలి చందు విమర్శించారు. గురువారం మండల కేంద్రం లో బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేసీఆర్ వాక్యాలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలు దరించి అంబెద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ప్రదాన రహాదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబెద్కర్ రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంగతి కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు.కేసిఆర్ తన మాటను వెనక్కి తీసుకోవాలని, భారత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు ఎరుకల రమేష్ గౌడ్ , వంగపల్లి సురేష్ , పట్టణ అధ్యక్షులు రంగుల సూర్యం , మాజీ అధ్యక్షులు విరచారి, కట్ల నాగరాజు ,కార్యాదర్శీ చిట్టిబాబు , ఎరుకల ఎల్లా గౌడ్ మండల యువ నాయకులు బెడద గోపాల్, అల్లం నాగరాజు, సందవేని పవన్ రాగం మురళి. తదితరులు పాల్గొన్నారు.

## ఊట చెరువు భూమికి నాకెలాంటి సంబంధం లేదు

**వెల్చాల్ గ్రామ సర్పంచ్**
**లక్ష్మి కుమారుడు మాచిరెడ్డి మధుసూధన్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 03 ఫిబ్రవరి ప్రజా పాలన : రాజకీయ కక్షతో ప్రతిపక్షానికి చెందిన వ్యక్తులు పనిగట్టుకొని నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారని గ్రామ సర్పంచ్ మాచిరెడ్డి లక్ష్మి కుమారుడు మాచిరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెల్చాల్ గ్రామానికి చెందిన ఊట చెరువును ఆక్రమించారని బుధవారం నీటి పారుదల శాఖ అధికారికి తప్పుడు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. నా పై తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఊట చెరువుకు సమీపములో ఉన్న నాలుగు ఎకరాల 28 గుంటల భూమిని ఖుద్రతుల్లా బేగమ్ వెంకట్ రెడ్డి కి విక్రయించారని వివరించారు. వెంకట్ రెడ్డి కొనుగోలు చేసిన భూమి చుట్టూ ప్రభుత్వ భూమి ఉందని గుర్తు చేశారు. గ్రామంలో ఊట చెరువు భూమిని కబ్జా చేసినట్లు రుజువు చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకొనుటకు ముందుకు వెళ్తామని గుర్తు చేశారు. ఊట చెరువులో ఒక్క ఇంచ్ భూమి కూడా ఆక్రమణకు గురి కాలేదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఊట చెరువులో అధిక వర్షపు నీటి ప్రవాహంతో గుంతలు గడ్డలుగా ఏర్పడ్డదని స్పష్టం చేశారు. ఎర్రమట్టి మైన్స్ యజమానుల లారీలను కదుక్కోడానికి రాకపోకలు సాగించడం కారణంగా ఊట చెరువులో రోడ్డు ఏర్పడిందని చెప్పారు. ఊట చెరువులో ప్రత్యేకంగా రోడ్డు వేయలేదని ఉద్ఘాటించారు.

## వైభవంగా సమ్మక్కసారలమ్మల విగ్రహప్రతిష్ఠ మహోత్సవం..



తల్లాడ, ఫిబ్రవరి 3 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అంజనాపురం గ్రామంలో సమ్మక్క, సారక్క విగ్రహప్రతిష్ఠ మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. పెద్ద పండుగైన మేడారం జాతరను పురస్కరించుకొని ఈ విగ్రహాలను ప్రతిష్ఠింప చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని సమ్మక్క సారలమ్మలకు ముడుపులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. అంజనాపురం గ్రామంలోని పూజారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మల గద్దెలు ఏర్పాటుచేసి గుడి నిర్మాణ పనులు చేపట్టారు. అనంతరం పూజారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భక్తులకు సమ్మక్క, సారలమ్మల దీవెనలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మరో రెండు రోజులపాటు కూడా వేడుకలు ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజేష్, నరసయ్య, రాజా, చందు, స్థానిక ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన



ఎర్రుపాలెం ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి:గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, బనిగండ్లపాడు లో మాధకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ ఎన్. రమణారెడ్డి అధ్యక్షన జరిగిన కార్యక్రమంలో ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ గోపాలరావు,కానిస్టేబుల్ ప్రకాష్ పాల్గొని ఇటీవల కాలంలో చదువుకునే విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కేసుల్లో నేరస్థులుగా మారుతున్నారన్నారు. జల్సాలకు అలవాటు పడిన యువత డబ్బుల కోసం నేరాలకు పాల్పడి, తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ కు అలవాటుపడిన వారి మెదడు మొద్దుబారి, తాము ఏమీ చేస్తున్నారన్న విషయాన్ని మరిచిపోయి, విచక్షణ కోల్పోయి, తల్లిదండ్రులను ఎదిరిస్తూ, ప్రేమ పేరుతో బాలికల్ని వేధిస్తూ, పోక్సో కేసుల్లో నేరస్థులుగా మారుతున్నారని వివరించారు. మాదక ద్రవ్యాల వైపు యువత ఎవ్వరూ ఆకర్షితులు కావద్దని, లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు.యువత మత్తుకు బానిసలుగా కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


**మాస్టర్ కీ TV**
**(అంబేడ్కర్ TV)**

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

**అయితే రండి, కదలి రండీ**

బహుజనాభివృద్ధే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

**సంప్రదించండి**

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 04, ఫిబ్రవరి 2022

## ప్రగతిభవన్ వర్సెస్ రాజ్‌భవన్?


రాజకీయ నేతలను గవర్నర్‌లుగా నియమించినప్పుడు ఎక్కువ గొడవలు జరుగుతుంటాయి. రాజకీయేతర మాజీ బ్యూరోక్రాట్‌లను గవర్నర్‌లుగా చేసినప్పుడు తక్కువ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. గవర్నర్‌లు కేంద్రం ఏజెంట్లుగా ఉండాలా? లేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి మెలిసి ఉండాలా అన్నదానిపై మన రాజ్యాంగంలో స్పష్టత ఉన్నట్లు అనిపించదు. బహుశా అప్పటి పెద్దలు గవర్నర్‌లు ఇంత తీవ్రమైన వివాదాలలోకి వెళతారని ఊహించి ఉండకపోవచ్చు. తాజాగా తమిళిసైకి, కేసీఆర్‌కు మధ్య విభేదాలు ఏర్పడినట్టు అనిపిస్తోంది. అవి ఏ రూపం సంతరించుకుంటాయో? దేశంలో గవర్నర్‌లు, ముఖ్యమంత్రుల మధ్య వివాదాలు కొత్త కాదు. గతంలోనూ ఉన్నాయి. ప్రస్తుతమూ కొనసాగుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో తెలంగాణ కూడా చేరడం విశేషం. గవర్నర్ తమిళిసైకి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మధ్య ఇటీవలి కాలంలో విభేదాలు ఏర్ప డ్డాయి. రిపబ్లిక్‌డే నాడు అవి మరింత బహిరంగంగా ప్రస్ఫుట మయ్యాయి. పరేడ్ గ్రౌండ్‌లో జరగవలసిన రిపబ్లిక్‌డే ఉత్సవాన్ని కరోనా పేరుతో రద్దు చేయడం, రాజ్‌భవన్‌కే పరిమితం చేయడం, అక్కడికి సీఎం కానీ, మంత్రులు కానీ వెళ్లకపోవడం చెప్పుకోదగిన పరిణామమే. గవర్నర్ వైఖరికి కేసీఆర్ ప్రభుత్వం ఒకరకంగా నిరసన చెప్పినట్లు అనుకోవాలి. తమిళిసై కూడా వెనక్కి తగ్గే అవకాశం లేకపోవచ్చు. ఎందుకంటే ఆమె హార్డ్ కోర్ బీజేపీ నేత. తమిళనాడులో పార్టీకి అధ్యక్షురాలిగా పనిచేశారు. గత లోక్‌సభ ఎన్నికలలో ఓడి పోయిన తర్వాత ఆమెను ప్రధాని మోదీ గవర్నర్‌గా నియమించారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి బాధ్యతలను కూడా ఆమెకు అప్పగిం చడం ద్వారా ఆమె ప్రాధాన్యతను తెలియచేసినట్లయింది. హుజూరా బాద్ ఉప ఎన్నిక సమయంలో కేసీఆర్ మంత్రివర్గం నామినేటెడ్ ఎమ్మెల్సీగా స్థానిక నేత కౌశిక్ రెడ్డి పేరును సిఫారసు చేయగా, ఆమె ఉప ఎన్నిక పూర్తి అయ్యేవరకు పెండింగులో పెట్టి, తదుపరి తోసి పుచ్చారు. ఆ తర్వాత మాజీ స్పీకర్ మధుసూదనాచారి పేరును ఓకే చేశారు. ఇక్కడే విభేదాలకు బీజం పడిందని అనుకోవచ్చు. అంతకుముందు రెండేళ్లపాటు తమిళిసై సౌందరరాజన్‌కి ప్రభుత్వంతో సతనబంధాలే కొనసాగాయి. కరోనా సమయంలో ప్రభుత్వం వద్దన్నా, నిమ్స్‌కు వెళ్లడం, కొన్ని విషయాలపై ప్రభుత్వ అధికారుల వివరణ కోరడం వంటివి చేసినా పెద్దగా సీరియస్ కాలేదు. కానీ ఎమ్మెల్సీ వ్యవహారంలో కేసీఆర్‌కు కొంత అప్రతిష్ఠ ఏర్పడింది. తదుపరి ఆమె ఏకంగా ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఒక బాక్స్‌ను ఏర్పాటు చేశారు. కేసీఆర్‌కు సహజంగానే అది రుచించదు. తాజాగా రిపబ్లిక్‌డే ఉత్సవం పరిణామాలు మరింత గ్యాప్ పెంచుతాయి. ఇటీవలి కాలంలో బీజేపీకి, టీఆర్‌ఎస్‌కు మధ్య విభేదాలు పెచ్చరిల్లిన నేపథ్యంలో ఇరు వైపులా మాటల తూటాలు పేలుతున్నాయి. వడ్ల కొనుగోలుతో సహా పలు అంశాలలో కేంద్రం సహకరించడం లేదని టీఆర్‌ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం విఫలం అయిందని కూడా టీఆర్‌ఎస్ ధ్వజమెత్తుతోంది. కానీ తమిళిసై ప్రధానిని తన ఉపన్యాసంలో ప్రశంసించారు. మరోవైపు బీజేపీ నేతలు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు కురిపిస్తున్నారు. కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రి కేసీఆర్ గవర్నర్ వైఖరికి బహిరంగంగా నిరసన తెలియ చేశారని అనుకోవచ్చు. నిజానికి తమిళిసై కొత్తగా వచ్చినప్పుడు కేసీఆర్ అప్పుడప్పుడు కలుస్తూ ఆయా అంశాలపై చర్చలు జరుపుతూ వచ్చారు. కేసీఆర్‌కు, బీజేపీ పెద్దలకు సఖ్యత ఉన్నంతకాలం తమిళిసై కూడా జోక్యం చేసుకోలేదు. కాని ఆ తర్వాత పరిస్థితులు మారాయి. మరో రెండేళ్లలో తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరగనున్నందున బీజేపీ, టీఆర్‌ఎస్‌ల మధ్య రాజకీయ పోరు పెరుగుతోంది. అది ముఖ్యమంత్రి, గవర్నర్‌ల మధ్య కూడా ప్రతిఫలిస్తోంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో గవర్నర్‌కు, ముఖ్యమంత్రికి మధ్య విభేదాలు రావడం కొత్త కాదు. కేంద్రంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ పాలన కొనసాగినప్పుడు ఇవి తక్కువగా ఉండేవి. గవర్నర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు దగ్గరగా ఉండే వ్యక్తి అయి ఉంటారు కాబట్టి ఎక్కువసార్లు ముఖ్యమంత్రులే తగ్గేవారు. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో శాంతిభద్రతల అంశాన్ని గవర్నర్ నరసింహన్ దాదాపు నేరుగానే పర్యవేక్షించేవారంటే ఆశ్చర్యం కాదు. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరసింహన్‌తో కొన్ని విభేదాలు వచ్చాయి. అప్పుడు ఒక నామినేటెడ్ ఎమ్మెల్సీ విషయంలోను, సమాచార హక్కు కమిషనర్ల నియామకం విషయంలో భేదాభిప్రా యాలు వచ్చాయి. ఆ రోజుల్లో నరసింహన్ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీతో తరచుగా సంప్రదింపులు జరుపదతుండేవారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆనాటి గవర్నర్ రామ్ లాల్‌కు, ఎన్టీఆర్‌కు సంబంధాలు సజావుగా ఉండేవి కావు. గవర్నర్ చివరికి ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుడిని చేసి నాదెండ్ల భాస్కరరావుకు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టారు. ఆ తర్వాత ప్రజా ఉద్యమం రావడంతో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని పునఃప్రతిష్ఠ చేయాల్సి వచ్చింది. అది ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి పరువు తక్కువ పనిగా మారింది. దాంతో రామ్‌లాల్‌ను ఇందిరాగాంధీ తొలగించి శంకర్ దయాళ్ శర్మను నియమించారు. ఆయన అనవసర వివాదాలలోకి వెళ్లేవారు కాదు. ఎన్టీఆర్ కూడా చాలా మర్యాద ఇచ్చేవారు. తదుపరి కుముద్‌బెన్ జోషీ గవర్నర్‌గా ఉన్నప్పుడు మాత్రం తీవ్రమైన సమస్యలే వచ్చాయి. గవర్నర్ ఆఫీస్ కాంగ్రెస్ ఆఫీస్‌గా మారిందని టీడీపీ నేతలు ఆరోపించేవారు. ఆనాటి రెవెన్యూ మంత్రి నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి అయితే కుముద్‌బెన్ జోషీ ఆఫీస్‌పై తీవ్రమైన ఆరోపణలు గుప్పించడం ఆ రోజులలో సంచలనంగా ఉండేది. 1995లో కృష్ణకాంత్ గవర్నర్‌గా ఉండేవారు. ఎన్టీఆర్‌పై అప్పట్లో తిరుగుబాటు అనండి, కుట్ర అనండి.. జరిగినప్పుడు కృష్ణకాంత్ పాత్రపై కూడా విమర్శలు వచ్చాయి. ఆయన చంద్రబాబుకు ఫేవర్ చేశారని ఎన్టీఆర్ విమర్శించారు. అసెంబ్లీని రద్దు చేయాలని సిఫారసు చేసినా, చంద్రబాబు సహా ఐదుగురిని టీడీపీ నుంచి బహిష్కరించినా, వాటిని పట్టించుకోకుండా చంద్రబాబుకు పట్టం కట్టారన్నది ఎన్టీఆర్ వర్గం అభియోగంగా ఉండేది. చంద్రబాబు టైమ్‌లో మాత్రం గవర్నర్‌లతో పెద్దగా ఇబ్బంది రాలేదు. ఎందుకంటే ఆయన హయాంలో కేంద్రంలో కూడా అనుకూల ప్రభుత్వం ఉండేది. కాని 'ఓటుకు నోటు' కేసు తర్వాత జరిగిన పరిణామాలలో ఉమ్మడి గవర్నర్ నరసింహన్‌పై తెలుగుదేశం నేతలు తీవ్ర విమర్శలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కాని అదే సమయంలో నరసింహన్ ద్వారానే కేంద్రంలోని బీజేపీ పెద్దలతో చంద్రబాబు రాయబారాలు జరిపే వారని కూడా అంటారు. కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ అగ్రనేత అటల్ బిహారీ వాజ్‌పేయి ఉత్తరప్రదేశ్‌లో గవర్నర్ రమేష్ భండారీ వైఖరికి నిరసనగా దీక్ష చేశారు. బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో గవర్నర్‌లు ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతుంటారన్నది బహిరంగ రహస్యమే. పశ్చిమ బెంగాల్ గవర్నర్ జగదీప్ ధంకర్‌కు, మమత బెనర్జీ ప్రభుత్వానికి మధ్య పెద్ద సంక్షోభమే నడుస్తుంటుంది. గవర్నర్ అసెంబ్లీ వద్దకు వెళ్లి గేటు వద్ద నిలబడవలసిన అరుదైన ఘట్టం జరిగింది. మమత ప్రభుత్వాన్ని రకరకాలుగా గవర్నర్ ఇబ్బందులకు గురి చేస్తుంటారు. కేరళలో గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌కు, సీపీఎం ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ప్రభుత్వానికి మధ్య అంతగా సంబంధాలు ఉండడం లేదు. ఇటీవల రాష్ట్రపతికి గౌరవ డాక్టరేట్ ఇచ్చే విషయంలో సైతం వివాదం ఏర్పడడం దురదృష్టకరం. రాజకీయ నేతలను గవర్నర్‌లుగా నియమించినప్పుడు ఎక్కువ గొడవలు జరుగుతుంటాయి. రాజకీయేతర మాజీ బ్యూరోక్రాట్‌లను గవర్నర్‌లుగా చేసినప్పుడు తక్కువ వివాదాలు చోటు చేసు కుంటున్నాయి. గవర్నర్‌లు కేంద్రం ఏజెంట్లుగా ఉండాలా? లేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి మెలిసి ఉండాలా అన్నదానిపై మన రాజ్యాంగంలో స్పష్టత ఉన్నట్లు అనిపించదు. గవర్నర్ వ్యవస్థ ఉండాలా? వద్దా అన్న చర్చ కూడా చాలాకాలంగా సాగుతోంది. తెలుగుదేశం పార్టీ ఏకంగా గవర్నర్‌ల వ్యవస్థను రద్దు చేయాలని గతంలో తీర్మానాలు చేసింది. తమకు అనుకూలంగా ఉన్న గవర్నర్ అయితే ఒక రకంగాను, లేకుంటే మరో రకంగాను రాజకీయ పక్షాలు వ్యవహరించడం సహజమే. అలాగే కేంద్రంలో ఉన్న పార్టీకి చెందిన వారు గవర్నర్‌లు అయితే ఆ పార్టీ అధికారంలో లేని రాష్ట్రాలలో ప్రభుత్వాలతో నిత్యం తగాదాలు రావడం పరిపాటి అవుతుంటుంది. మరి తమిళిసైకి, కేసీఆర్‌కు మధ్య ఏర్పడిన విభేదాలు ఏ రూపం సంతరించుకుంటాయన్నది కాలమే తేల్చుతుంది.

# ఎందుకు సార్, ఉన్నట్టుండి అంత కోపం?



ఆలోచిస్తే ఆశ్చర్యంగానే ఉంటుంది. విలువలు పోయి విగ్రహాలు వెలియడం, అనుయాయులు అంతరించి భక్తులు మిగలడం, పరిత్యాగులకు పసిడి తాపడాలు తొడగడం విచిత్రంగానే అనిపిస్తాయి. కరుణకు, అహింసకు మారుపేర్లయిన బోధకుల పేరుతో బానిసత్వాలు, ఆధిపత్యాలు, రక్తపాతాలు కొనసాగడం, అంతరాలకు భగవంతుడే ఆమోదముద్ర వేయడం, ప్రశ్నలు వెలిగే బుద్ధికి విలోమనత్యాలుగానే కనిపిస్తాయి. వెయ్యేళ్ల కిందటి మతసంస్కర్త, దేవుడి ఎదుట అంతరాలు లేవని, జ్ఞానానికి ఏ సామాజిక హద్దులు వద్దని చెప్పాడు. అప్పటికి అదే పెద్ద అడుగు కావచ్చు. ఇంతకాలం తరువాత, ఆ గురువు సంస్కారం, ఒక ప్రత్యేకమైన మతంగానో, మతశాఖగానో స్థిరపడిన తరువాత, ఆ పరంపరలో మరిన్ని అడుగులు పడి ఉండాలి కదా? కులం, మతాలు ఉండాల్సిందేనని, వాటి మధ్య అంతరాలు, ఆధిపత్యాలు ఉండకూడదని, ఎవరి ధర్మం వారు నెరవేర్చడమే సమత్వమని కొత్త వ్యాఖ్యానాలు చెబితే ఎక్కడికి చేరుకున్నట్టు మనం? ఒక్క రామానుజుడినే కాదు, తమ కాలానికి సాహసమో విశేషమో అనదగ్గ సంస్కరణలనో ఉద్యమాలనో నడిపిన ప్రతి మహావ్యక్తినీ దేవుణ్ణి చేసి, దైవప్రతినిధిని చేసి, ఆధునిక కాలంలో అయితే మహానాయకుడిని చేసి, వారి ఆశయాలను మాత్రం పలచబరిచి తిరిగి వ్యవస్థ గాటికే కట్టివేయడాన్ని చూస్తాము. భగవద్రామానుజులు ఇప్పుడు జీవించి ఉంటే, సోమవారం నాడు చినజీయర్ మాట్లాడిన అనేక అంశాలను అంగీకరించగలరా అన్న సందేహం కలగడం సహజం. విగ్రహాలతో ఉన్న సదుపాయం అదే. అవి మాట్లాడలేవు. రామానుజుల సంగతి పక్కనపెడితే, చినజీయర్ అభిప్రాయాలు కొన్నిటితో తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు మాత్రం ఏకీభవిస్తారా అన్న మరో ప్రశ్న తలెత్తుతుంది. కుల వ్యవస్థను, అణచివేతను, అస్పృశ్యతను ప్రత్యేకంగా, స్పష్టంగా వ్యతిరేకించకపోయినా, ఇటీవల సామాజిక మాధ్యమాలలో వచ్చిన విమర్శల దృష్ట్యా కావచ్చు, అసమానతల గురించి, కులం హద్దులు దాటవలసిన అవసరం గురించి చినజీయర్ జాగ్రత్తగానే మాట్లాడారు. సామాజిక అభిప్రాయాలు సరే, కానీ, రాజకీయ అభిప్రాయాలు కెసిఆర్‌కు అంతగా రుచించకపోవచ్చు. "ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నటువంటి వారు లభించడం అదృష్టమ"ని, దేశాన్ని మన ధర్మం వైపు నడపాలన్న, జాతికి మళ్లీ జీవం పోయాలన్న ఆలోచన ఇంతకాలం ఎవరికీ రాలేదని, ఇప్పటి పాలకులలో అది అంకురించిందని చినజీయర్ అన్నారు. చంద్రశేఖరరావు తన రాజకీయాలలో భాగంగాను, వ్యక్తిగతంగానూ సంచరించే ఆధ్యాత్మిక ప్రపంచంలో చినజీయర్ ముఖ్యులు. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణంలో జీయర్ ప్రభుత్వానికి కీలక సలహాదారులుగా ఉన్నారు. ఇప్పుడు, హైదరాబాద్ శివార్లలోని ముచ్చింతల్‌లో భక్తులకు, పర్యాటకులకు ఆకర్షణగా ఆవిష్కృతమవుతున్న 'సమతామూర్తి', జీయర్ ఆశ్రమానికి మరింత ప్రాధాన్యాన్ని తెస్తుంది. రాజగురువుగా మాత్రమే ఉన్న త్రిదండి పరివ్రాజకులు, ఇప్పుడు యావత్ తెలంగాణకు ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా పరిగణన పొందుతారు. తనకు, తన ఆప్తులకు ఇంతగా ముఖ్యులైన చినజీయర్, కేంద్రప్రభుత్వాన్ని ప్రశంసలతో ముంచెత్తడమేకాకుండా, ప్రస్తుత ఢిల్లీ పాలకుల ద్వారా ధర్మపరిరక్షణ జరగనున్నదని చెప్పడం కెసిఆర్‌కు రుచిస్తుందా అన్నది సహజమైన అనుమానమే. చిన జీయర్ మాట్లాడిన మరునాడే, కేంద్రబడ్జెట్ అనంతరం కెసిఆర్ కేంద్రం మీద, ప్రధాని మీద, ఆర్థిక మంత్రి మీద తీవ్ర పదజాలంతో విమర్శలు, కొండొకచో దూషణలు కూడా గుప్పించారు. శనివారం నాడు జరగబోయే సమతామూర్తి ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి కెసిఆర్ కలసి పాల్గొనవలసి ఉన్నది. మంగళవారం నాటి కెసిఆర్ గుప్పించిన వాగ్బాణాలకు భారతీయ జనతాపార్టీ నుంచి ప్రతిస్పందనల వెల్లువ మొదలయింది. రానున్న రెండు రోజులలో ఈ వేడి పెరుగుతుందే తప్ప, తగ్గుముఖం పట్టదు. మరి, ముచ్చింతల్‌లో ముభావాలు తప్పవా? అసలింతకూ, కెసిఆర్‌కు కేంద్రం మీద ఎందుకు కోపం వచ్చింది? ఈ ప్రశ్న అందరికీ సహేతుకంగా కనిపించకపోవచ్చు. అదేమిటి, కెసిఆర్ ఈ మధ్య కాలంలో కేంద్రంతో పోరాడుతున్నారు కదా, అందులో భాగమే ఈ విమర్శలు! అని సమాధానం రావచ్చు. బడ్జెట్‌లో రాష్ట్రాలకు అన్యాయం జరిగింది నిజమే కదా అని కూడా జవాబు రావచ్చు. కానీ, ప్రత్యక్షంగా కనిపిస్తున్నదీ, వినిపిస్తున్నదీ వాస్తవమేనా? కార్యకారణాలకు అందే వైఖరులేనా అవి? ఎన్ని విమర్శలు చేసినా, కెసిఆర్‌లో ఒప్పుకోవలసిన నైపుణ్యం, వాగ్ధార. ఆయన ఎవరి మీద అయినా గురిపెట్టి విమర్శలు, వ్యాఖ్యలు గుప్పిస్తూ ఉంటే, అంతకు మించి శ్రోతలను కట్టిపడేసేది మరేదీ ఉండదు. గంటల తరబడి పత్రికా సమావేశాలు కూడా వార్తాచానెళ్లు లైవ్‌లో ప్రసారం చేయడానికి కారణం, మరే వినోద కార్యక్రమం ఉన్నా కూడా జనం కెసిఆర్ మాటలు వినడానికే ఇష్టపడతారు. ఆయన ఉద్యమనేతగా ఉన్నప్పుడు, ముఖ్యమంత్రిగా తొలిరోజుల్లోనూ, ఆ వాగ్ధారకు తోడు విశ్వసనీయత అధికంగా ఉండేది. ఈ ఏడేళ్ల కాలంలో, ఆయన మాటలో ఉన్న తీవ్రత తీవ్రత కాదని, వాగ్దానాలు నెరవేరి తీరవలసినవి కావని ఆయన అభిమానగణంలో కూడా ఒక అభిప్రాయం ఏర్పడిపోయింది. ఆయన నెరవేర్చినవేమీ లేవని, ఆయన రాష్ట్రానికి చేసిన గొప్ప ఉపకారాలు లేవని కాదు. ఆయన చెప్పేవాటిలో అతిశయపు మాటలేమిటో, జరిగేవేమిటో తెలుసుకునే శక్తి కూడా ఈ మధ్య జనానికి అలవడింది. అట్లా, కొంతకాలంగా కెసిఆర్ కేంద్ర వ్యతిరేక వైఖరి కూడా అనుమానాలకు ఆస్కారం ఇస్తూ వచ్చింది. పార్లమెంటులో అనేక సందర్భాలలో కేంద్రవిధానాలకు మద్దతు ఇవ్వడం, ఢిల్లీలో అగ్రనేతలతో తరచు భేటీ కావడం, రాష్ట్రాల అధికారాలలోకి ఆక్రమణ జరుగుతున్నా కిమ్మనకుండా ఉండడం,- వీటన్నిటి నేపథ్యంలో ఇటీవలి బిజెపి వ్యతిరేక భాషణలు పూర్తి నిజాయితీతో కూడినవి కావేమోనన్న అభిప్రాయం కలిగింది. ఆయన మాట తీరు తెలిసినవారు కాక, మొదటిసారిగా ఎవరైనా మంగళవారం నాడు కెసిఆర్‌ను వినిఉంటే, భారతదేశంలో మమతాబెనర్జీ, స్టాలిన్ ఎందుకూ పనికిరారని, 2024లో ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించే నిబద్ధత, శక్తి కెసిఆర్‌కే ఉన్నదని నమ్మడం ఖాయం. ఈ మధ్యనే ఎవరో సర్వే చేశారు. తెలంగాణలో బిజెపికి ఆరు లోక్‌సభ స్థానాలు వచ్చే అవకాశం ఉన్నదని, ఆ మేరకు ఆ పార్టీ బలం పెరిగిందని ఆ సర్వే సూచించింది. దుబ్బాక దగ్గర నుంచి మొదలుపెట్టి, తెలంగాణ రాష్ట్రసమితి క్రమంగా భారతీయ జనతాపార్టీతో వైరమైత్రి కొనసాగిస్తున్నదని, ప్రత్యర్థి ప్రతిపత్తి నుంచి కాంగ్రెస్‌ను తొలగించడమే కెసిఆర్ ఉద్దేశ్యం కావచ్చునని ఊహాగానాలు సాగుతున్నాయి. అందుకు అనుగుణంగానే బిజెపికి బలం పెరుగుతున్నట్టు వార్తలు రావడం, లాలూచీ కుస్తీ సిద్ధాంతానికి బలం చేకూర్చింది. బిజెపిని ప్రత్యేకంగా పెంచి పెద్దచేయాలని అనుకోకపోవచ్చును కానీ, కాంగ్రెస్, బిజెపి రెంటినీ రెండో స్థానం కోసం పోటీపడేటట్టు చేస్తే, తన పరిస్థితి సురక్షితంగా ఉంటుందని కెసిఆర్ ఆలోచించి ఉండవచ్చు. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో, భారతీయ జనతాపార్టీ బలహీనపడకపోయినా గట్టి పోటీలలో నిమగ్నమయింది కాబట్టి, తన విమర్శలను ఢిల్లీ పెద్దలు సీరియస్‌గా తీసుకోరనే నమ్మకమూ ఉండవచ్చు. ఇప్పుడిక కేంద్రంలో భాగస్వామ్యం సాధ్యపడకపోయినా, 2024 తరువాత ఏర్పడే ఏ ప్రభుత్వంలో అయినా చేరే అవకాశం ఉండాలని టిఆర్ఎస్ కోరుకుంటున్నది. కేంద్రం మీద విమర్శలు గుప్పిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాలే కొంత మెరుగ్గా ఉండేవని ఒక అరుదైన సానుకూల వ్యాఖ్య కెసిఆర్ చేయడం గమనార్హం. కేంద్రరాష్ట్ర సంబంధాల గురించి మాట్లాడుతూ, ఉమ్మడి జాబితాను అడ్డం పెట్టుకుని కేంద్రం పెడుతున్న ఇబ్బందులను కెసిఆర్ ప్రస్తావించారు. ఆ సందర్భంలోనే రాజ్యాంగాన్ని మార్చాలని మాట జారారు. రాజ్యాంగస్ఫూర్తి గురించి మాట్లాడకుండా, రాజ్యాంగాన్ని కూడా ఒక విగ్రహంగా మార్చి ఆరాధించేవారు ఎక్కువయ్యారు. ఈ రాజ్యాంగం ఉనికిలో ఉండగానే, దేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థ నుంచి ప్రైవేట్ రంగ వ్యవస్థగా పరిణామం చెందింది. ఈ రాజ్యాంగం ఉండగానే, దానికి విపరీత అన్వయాలు, వ్యాఖ్యలు చేసి, హక్కుల ఉల్లంఘనలు, నల్లచట్టాలు వంటివి అమలులోకి తెచ్చారు. అనేక పర్యాయాలు రాజ్యాంగానికి సవరణలు ప్రతిపాదించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సారథ్యంలో రూపొందిన నవస్వతంత్ర భారత రాజ్యాంగంలో ఒక స్ఫూర్తి ఉన్నది. ఆ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, రాజ్యాంగాన్ని మాత్రం గౌరవిస్తున్నామని పాలకులు చెబుతున్నారు. ఇదే ఉమ్మడి జాబితా గత 70 ఏళ్లుగానూ ఉన్నది. అనేక ప్రభుత్వాలు ఫెడరల్ స్ఫూర్తిని గౌరవిస్తూ వచ్చాయి, కొన్ని దెబ్బతీశాయి. కేంద్ర రాష్ట్ర సంబంధాలు ప్రజాస్వామికంగా ఉండాలని ప్రస్తుత జాతీయ అధికారపార్టీ కూడా ఉద్యమాలు చేసింది. కానీ, అదే పార్టీ, మరే పార్టీ చేయని విధంగా, రాష్ట్రాల అధికారాలను, ప్రమేయాన్ని నామమాత్రం చేస్తున్నది. ఈ దాడిని ఒక క్రమపద్ధతిలో వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. వాటితో గొంతు కలపడానికి కెసిఆర్ సిద్ధపడలేదు. ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడడం, సమస్య మూలం ఎక్కడుందో తెలియకపోవడమే. సమస్య రాజ్యాంగంలో లేదు. దాన్ని ఆచరణలో భ్రష్టుపట్టిస్తున్న వారిలో ఉంది. రాజ్యాంగం చుట్టూ ఉన్న మనోభావాలను కూడా రాజకీయ వాది పట్టించుకోవాలి. పైగా, రాజ్యాంగ స్ఫూర్తితోనే పేచీ ఉన్నవాళ్లు, కొత్త రాజ్యాంగం కావాలనే వాదనను ఎప్పటినుంచో మొదలుపెట్టారు. మొదటి ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రతిపాదనకు రెక్కలు తొడగడం మొదలుపెట్టారు. తెలిసో తెలియకో కెసిఆర్ అటువంటి ఆలోచనకు మద్దతు ఇస్తున్నారా? ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తరువాత, కేంద్రం తీసుకోబోయే పెద్ద నిర్ణయాలలోను, మారే రాజకీయ చిత్రపటంలోను తమకు ఎదురయ్యే అవకాశాలకు లేదా ప్రమాదాలకు ఆయన ఇప్పటి నుంచే రంగం సిద్ధం చేసుకుంటున్నారా?


# మన బాల్యం మిత్రమా! మళ్ళీ పిలుస్తోంది !..రా...కలిసి..రా



చిన్ననాటి చిలిపి రోజులు గుర్తొస్తున్నాయ్ మళ్ళీ
చిన్న పిల్లల మవ్వాలని ఆహ్వానిస్తున్నాయ్..
మన వూర్లో ది చిన్న గుడే అయినా.. అక్కడ
ఎంతసేపు ఆడాము...
" గుర్తొస్తున్నాయి మిత్రమా!" ఆట మధ్యలో అమ్మ
వచ్చి అన్నం తిన రమ్మంటే
కొద్దిసేపే ఆడుకొని వస్తామని గంటలు గంటలు
ఆడుకోలేదూ!...

ఈ సారి నాన్న వస్తే ఆటలాపి భయంతో యింటికి పరుగెత్తి
అమ్మపెట్టిన నెయ్యి బువ్వ తినలేదూ!....
మదిలో మెదుల్తున్నాయి మిత్రమా...!
చిన్న స్కూలు, ఆటస్థలం, చెట్లు, చేమలు,
వూరి చుట్టూ పుట్టలు , గుట్టలు, ఏరు, నీరు,
స్కూల్లో లెక్కలు, ఎక్కాలు, బొమ్మలు, రాతలు గీతలు,
కోతలు, బెత్తం మోతలు, కలహాలు.... కానీ అన్నీ సరదాలే..

స్కూలయ్యాక సాయంత్రం , బొగ్గుతో గోడకు మూడు గీతలు గీచి....



అవే వికెట్స్ అని ఎంత సేపు క్రికెట్ ఆడాము ...
తమ గోడకు బొగ్గుతో గీచినందుకు అత్తమ్మ మన వీపులు పగులగొడితే
బ్యాట్ బాల్ పట్టుకొని పారిపోలేదూ!..బ్రతుకు జీవుడా అంటూ....
గుర్తొస్తున్నాయి మిత్రమా ! ఆరోజులన్నీ....

..టి.సుధాకర్ రెడ్డి

## సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా



క్యాతనపల్లి. పిబ్రవరి03, ప్రజాపాలన ప్రతినిధి : రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఐ నాయకులు బుధవారం ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఇ మిట్టపల్లి శ్రీనివాస్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే బాల్క సుమన్ అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి పూర్తి చేయలేదన్నారు. ముఖ్యంగా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం ఆరు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పి చేయలేదు. సింగరేణి ప్రాంతంలో పేదవారు ఇల్లు నిర్మించుకుని ఉన్న వారికి పట్టాలు ఇస్తామని డీడీలు కట్టించుకుని ఏ ఒక్కరికి ఇవ్వకుండా సర్వేల పేరిట కాలయాపన చేస్తున్నారు. అని అంతేకాకుండా స్మశాన వాటిక లేకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా ఎమ్మెల్యే గాని స్థానిక ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోవడం లేదన్నారు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి ఎనిమిది సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్కరికి ఇవ్వలేదన్నారు ఎప్పుడు ఇస్తారో అని డిమాండ్ చేశారు వీటితో పాటు స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ. మున్సిపల్ కమిషనర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. ఇప్పకాయల లింగయ్య. జిల్లా సమితి సభ్యులు వనం సత్యం. ఏఐటియుసి నాయకులు కాదండి సాంబయ్య. ఎం.డి హుస్సేన్. గోవిందులు. రమేష్. కొమురయ్య. తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాదు పాలకులను మార్చాలి

**బి ఎస్ పి జిల్లా అధ్యక్షుడు దొర శెట్టి సత్యమూర్తి**



వికారాబాద్ బ్యూరో 03 ఫిబ్రవరి ప్రజా పాలన : రాజ్యాంగాన్ని మాట్లాడడం కాదు పాలకులను మార్చాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దొర శక్తి సత్యమూర్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాత్రింబవళ్ళ కష్టపడి రచించారని పేర్కొన్నారు. అన్ని సామాజిక వర్గాలకు ఆర్థికంగా రాజకీయంగా వైద్యం అందించాలనే లక్ష్యంతో కృషి చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే అణగారిన ప్రజలకు అంతో ఇంతో మేలు జరుగుతుందని వివరించారు. దేశాన్ని సక్రమ మార్గంలో నడిపించే దిక్సూచి రాజ్యాంగ మని స్పష్టం చేశారు. వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు పెద్ది అంజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చాలని మూర?త్వమని ఘాటుగా విమర్శించారు. ప్రపంచ దేశాలకు భారతదేశ రాజ్యాంగం దిక్సూచిలా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లో అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ ఆర్ తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడు శివ బషీరాబాద్ ఇంచార్జ్ పాండుబహుజన్‌సమాజ్‌పార్టీ కార్యకర్తలు అభిషేక్ యాదయ్య పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం.!



ఇబ్రహీంపట్నం పిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి :కెసిఆర్ భారత రాజ్యాంగానీ మార్చాలంటూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి గౌ కందికంటి విజయ్ కుమార్జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ ఇంచార్జ్ పల్లాటి రాములు అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ఉపాధ్యక్షుడు ధార యాదగిరిప్రధాన కార్యదర్శి బోళ్ల గణేష్ ముదిరాజ్%దీజట% కన్వీనర్ మంతపురం లోకేష్మండల కన్వీనర్లు బంగారి మైసయ్య , సింగారం సుధాకర్ గారు,గౌరవ పెద్దలు కవాడపు శంకర్ రెడ్డికొంద్రు రఘుపతివేడిపల్లి మహేష్%దీూ% వార్డు మెంబర్ ధార రాఘవేందర్,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి యాంజల ప్రహ్లాద్ , రాంబాబు , సెక్టార్ కమిటీ కంబాలపల్లి కిషన్ , ప్రేమ్, పెద్దముత్తని గణేష్ , సుధాకరెడ్డి , నాయకులు , భూతు కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి: బీజేపీ



సారంగాపూర్, ఫిబ్రవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల కేంద్రంలో బీజేపీ ధర్నా రాస్తారోకో చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని అవమానించిన సీఎం కేసీఆర్ వైఖరికి నిరసనగా సారంగాపూర్ మండల కేంద్రంలో బీజేపీ భీం దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్నీ మార్చాలనే కుట్ర ఆలోచన కలిగి ఉన్న కేసీఆర్ వెంటనే తన సీఎం పదవికి రాజీనామా చేసి నిరూపించుకోవలని రాజ్యాంగం యొక్క గౌరవాన్ని కాపాడలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారత రాజ్యాంగం పాత్ర ఎంత కీలకమో కేసీఆర్ మర్చిపోయారా అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కంచర్ల నరేష్ ఆనంతుల స్వామి కంపెల్లి శేఖర్ మండల ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వ్యాఖ్యల పై జిల్లాలో నిరసనలు

## కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం, నల్లబ్యాడ్జీలతో నిరసనలు

## జై భీం దీక్షలు చేపట్టిన బిజెపి

## నల్లబ్యాడ్జీలు దరించి అంబెడ్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసిక కాంగ్రెసు





మంచిర్యాల బ్యూరో, పిబ్రవరి03, ప్రజాపాలన : భారత రాజ్యాంగం మార్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు జిల్లా లో తీవ్ర దుమారం రేపుతోంది. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు వేరువేరుగా గురువారం నిరసనలు చేవట్టారు. రాజ్యాంగ వట్ల విశ్వసనీయత లేని ముఖ్యమంత్రి భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికైన కేసీఆర్ తక్షణమే రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వాక్యాలు అధికారపార్టీ లోని దళిత ప్రజాప్రతినిధులు సమర్థించడం దురదృష్టం అని ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగాన్ని మార్చడం అంటే అంబేద్కర్ ను అవమానపరచడమే అని బహుజన సంఘాల నేతలు విమర్శించారు.

**నల్లబ్యాడ్జీలు దరించి కాంగ్రెస్ నిరసన**

ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వాక్యాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఆ పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు దరించి అంబెద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు., పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు. కేసీఆర్ వ్యాఖ్యలు యావత్ దేశ ప్రజలను ఆవేదనకు గురి చేసిందని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు రావుల ఉప్పలయ్య అన్నారు. రాజ్యాంగ ము కల్పించిన హక్కు ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన విషయం కెసిఆర్ మర్చిపోయారని ఆయన ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపాలిటీ ఫ్లోర్లీడర్ రావుల ఉప్పలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామగిరి బాణేష్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగపల్లి బాబాన్న, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత,పట్టణ అధ్యక్షురాలు హేమలత,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వద్దే రాజమౌళి,సింగల్ విండో డైరెక్టర్ తూముల వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షుడు జోగుల సదానందం,నాయకులు,కొండ శేఖర్, సూరం సతీష్,విజయ్,తోట మల్లయ్య,,లలిత,వ్రుట్ట లావణ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ అద్వర్యం లో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

భారత రాజ్యాంగాన్ని మార్చాలని సీఎం వ్యాఖ్యలు నిరసనగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లక్షెట్టి పేట పట్టణంలో సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. భారత రాజ్యాంగాన్ని మార్చడం అంటే భారత ప్రజల్ని ప్రమాదంలోకి నెట్టడమే అని ప్రజానంఘాల నాయకులు పేర్కొన్నారు.' మీడియా ముఖంగా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, తక్షణమే కెసిఆర్ భారత సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భైరం లింగన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా యువజన కార్యదర్శి ధర్మాజీ శ్రీకాంత్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీరాముల వెంకటేష్, దిలీప్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, మనోజ్, ప్రవీణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**భీం దీక్ష చేపట్టిన బిజెపి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడిన మాటలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ అధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద బిజెపి భీం దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం ఐబీ చౌరస్తా లో కేసిఆర్ దిష్టి బొమ్మ కు శవ యాత్ర నిర్వహించి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పురుషోత్తం, ముల్కల్ల మల్లరెడ్డి, అందుగుల శ్రీనివాస్, కొయ్యల ఏమజి, రజినిష్ జైన్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, రేకందర వాణి, తుల ఆంజనేయులు, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, పత్తి శ్రీనివాస్, బొద్దున మల్లేష్, బియ్యాల సతీష్ రావు, తుల మధుసూధన్ రావు, రంగ శ్రీశైలం, బోయిని హరికృష్ణ, గాజుల ప్రభాకర్, ఆగల్ డ్యూటీ రాజు, మద్ది శంకర్, వేల్పుల శ్రీనివాస్, మోటపలుకుల తిరుపతి, బేర ప్రభాకర, ప్రభ, రావుల లక్ష్మన్, నాగుల రాజన్న, బద్దరవు రాజమౌళి, రాచకొండ సత్యనారాయణ, ఆకుల సంతోష్, సోమ ప్రదీప్ చంద్ర, పల్లి రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 03 ఫిబ్రవరి ప్రజా పాలన : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం లబ్ధిదారుల వెరిఫికేషన్ ఈరోజు పూర్తి చేయాలని స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లు, యంఎఓ లు, ఎపియం లను జిల్లా కలెక్టర్ నిఖిల ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి వంద మంది లబ్ధిదారుల చొప్పున మొత్తం నాలుగు వందల మంది లబ్ధిదారుల జాబితా సంబంధిత శాసన సభ్యులు అందజేసిన ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకు వారి వివరాలను పరిశీలించేందుకు వెరిఫికేషన్ టీమ్ లు ఈరోజు ఆయా గ్రామాలను సందర్శించి పూర్తి వివరాలు సేకరించి రేపటి వరకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. వెరిఫికేషన్ టీమ్ లో బ్యాంకు మేనేజర్లు కూడా ఉండాలని, దళిత బంధు కొసం లబ్ధిదారులకు బ్యాంకర్లు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ తెరవాలని సూచించారు. తహసీల్దార్లు అవసరమైన క్యాస్ట్, ఆదాయ దృవ పత్రాలను మీ - సేవా ద్వారా వెంటనే అందించాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఫార్మేట్ ప్రకారము లబ్ధిదారుల కుటుంబ వివరాలు సేకరించాలన్నారు. సేకరించిన వివరాలన్నీ రేపటి వరకు స్పెషల్ ఆఫీసర్లకు అందజేయాలని సూచించారు. లబ్ధిదారులు 60 సంవత్సరాలు పైబడి ఉండరాదని అలాగే యస్సి కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయల ఋణం పోంది ఉండకూడదని, ఇట్టి వారు ఈ పథకానికి అర్హులుకారని కలెక్టర్ తెలిపారు. తహశీల్దార్ల పూర్తి పర్యవేక్షణలో ఫార్మాట్ ప్రకారంగా ఈ వెరిఫికేషన్ పనులు పూర్తి చేసి రేపటి వరకు నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇడి యస్సి కార్పొరేషన్ బాబూమోజెస్, డిఆర్డిఓ కృష్ణన్, ఎల్డియం రాంబాబు, డీపీవో మల్లారెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈఓ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలోదాత మాజీ శివాలయం చైర్మన్ మధిర సేవ సమితి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పేదలకు ఉచితంగా గుడ్డసంచులు బ్యాగులు పంపిణీ



మధిర ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో గురువారంనాడు మధిర సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా గొడవలు బ్యాగులుపంపిణీ కార్యక్రమం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరిగింద మధిర సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక నందిగామ బైపాస్ రోడ్డు నందు కొంకా నరసింహారావు అపార్ట్మెంట్ నందు అత్యంత నిరుపేద మహిళలకు, పర్యావరణ పరిరక్షణ నిమిత్తం "గుడ్డసంచులు", ఎండకు వానకు రక్షణగా "గొడుగులు"పంపిణీ చేసినారు ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహకారంమాజీ శివాలయం చైర్మన్ మధిర సేవా సమితి ఉపాధ్యక్షులు శ్రీ కోమటిడి శ్రీనివాసరావు అందించినారు ఈ కార్యక్రమము ఖమ్మం మాజీ పార్లమెంట్ అధ్యక్షులు "గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ", స్థానిక ఎండిఓ విజయ భాస్కర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి చేతుల మీదుగా పంపిణీ చేసినారు ఈ సందర్భంగా శ్రీనన్న మాట్లాడుతూ పేద ప్రజలకు మధిర సేవా సమితి గత 22 సంవత్సరముల నుండి చేస్తున్న సేవలను కొనియాడుతూ, పేదలకు సేవ చేయటమంటే దైవానికి చేసిన విలువ తో సమానం తెలిపారు మరియు నా వంతు తోడ్పాటు సహాయ సహకారాలు ఉంటాయని సేవా సమితి సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు గారి ఆధ్వర్యంలో "శ్రీనివాస రెడ్డి కి" చిరు సన్మానం" చేసినారు ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు కోటా రాంబాబు , మరియు టిఆర్ఎస్ నాయకులు దేవిశెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారాంరెడ్డి, వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,రేగళ్ళ సాంబశివరావు, మరియు కార్యకర్తలు, మధిర మండల ఆర్యవైశ్య అధ్యక్షులు శ్రీ దాచేపల్లి ముత్యాలు, శివాలయం ధర్మకర్త పబ్బతి రమేష్, వాసవి క్లబ్ ఇంచార్జి ఇరుకుళ్ళ సురేష్ ,సేవా సమితి సభ్యులు కోమటిడి శ్రీనివాసరావు ,మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, షేక్ జహంగీర్, యర్రా లక్ష్మణ్ కోమటి సుధాకర్ పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాదు కేసీఆర్ ని మార్చాలి



ఎర్రుపాలెం ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి:రాజ్యాంగం మార్చలన్న బిజెపి కుట్రలకు సీఎం కేసీఆర్ వంత పాడటంపై ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ ఈరోజు రైల్వే స్టేషన్ సెంటర్లో అంబెద్కర్ విగ్రహం ఎదురుగా కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. భారత రాజ్యాంగం ద్వారా ఏర్పడిన తెలంగాణకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కొత్త రాజ్యాంగాన్ని కాదు. ఈ రాష్ట్రానికి కొత్త సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాజ్యాంగం రద్దు చేయాలని బిజెపి ఎన్నో ఏళ్లుగా చేస్తున్న కుట్రలను ముందుకు తీసుకెళ్లే విధంగా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. భారత రాజ్యాంగం మార్చాలంటు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన మండల కాంగ్రెస్ పక్షాన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ దేశంలో 160 కోట్ల దేశ ప్రజలు స్వేచ్ఛ సమానత్వంతో జీవించుతున్నారు అంటే దానికి కారణం ఈ దేశ రాజ్యాంగం అలాగే మతలు-కులాలు,పేద-ధనిక, శ్రామిక-పరిశ్రమల, వ్యవసాయ కూలీ- భూస్వామ్య వ్యవస్థ ఇలా అనేక వ్యవస్థలు కల భారతీయులు ఎవరి హక్కులు వారికి ఇచ్చే విధంగా, మనవ హక్కులు కాపాడే విధంగా ఎందరో మహానుభావులు దేశ రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి నాయకత్వంలో రూపొందించారు. ఏమైనా సవరింపులు ఉంటే మార్చుకునే అవకాశం కూడా మన రాజ్యాంగం కల్పించిన ఈ కే.సి.ఆర్ అధికార మధం నెత్తికెక్కి ఈ దేశ రాజ్యాంగం మార్చాలని మాట్లాడటం మంచిది కాదు అని తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి, తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ గారి విగ్రహం వద్ద కెసిఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారు నరసింహారావు, కిసాన్ సెల్ అధ్యక్షులు తలప రెడ్డి నాగిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, ఎస్సి సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, మండల నాయకులు పిచ్చిరెడ్డి, పిల్లి బోసు, దేవరకొండ ఏడుకొండలు, నాగిరెడ్డి, షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య, వార్డ్ నెంబర్ దేశ్ పోగు రోశయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్. రమణను సన్మానించిన సంఘ సభ్యులు...



జగిత్యాల, ఫిబ్రవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాలలోని ఎల్. రమణ తన నివాసంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. జగిత్యాల పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సప్తగిరి ట్రేడర్స్ వారి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పద్మశాలీ సంఘ సభ్యులు ఎల్. రమణకు శివపార్వతుల కాంస్య విగ్రహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు వొల్లాల గంగాధర్ ప్రధాన కార్యదర్శి భోగ గంగాధర్ సంఘ సభ్యులు మానపురి శ్రీనివాస్ ఆడెపు సత్యం ఎలిగేటి శంకర్ నాయకులు దయాల మల్లారెడ్డి చక్రపాణి కోరుకంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలో ఏమి మార్చాలి,ఎందుకు మార్చాలో..

# కేసీఆర్ స్పష్టత ఇవ్వాలి

### కలకోట మిత్రపక్షా పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి రోడ్డుపై రాస్తారోకో

బోనకల్ ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి: హిందుత్వ ఎజెండాయే లక్ష్యంగా కేంద్రం రాజ్యాంగాన్ని మార్చాలంటుంది. మరీ కేసీఆర్ వైఖరి కూడా ఆ ఏజెండాలో బాగమేనా ఆయన ఉద్దేశ్యం ఏమిటో స్పష్టత ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెట్టిన సందర్భంగా సీఎం కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చాలని వ్యాఖ్యానించారు ఏమి మార్చాలి ఎందుకు మార్చాలో ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ మండల పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మార్గదర్శకాల మాటున రాజ్యాంగాన్ని మార్చాలని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించి నట్లుగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం ఓ వైపు బీజేపీ పై గంభీరంగా మాట్లాడుతూనే మరో వైపు ఆర్ ఎస్ ఎస్ లక్ష్యాలను అమలు చేసే విధంగా ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చాలని చెప్పడం దుర్మార్గమన్నారు. ప్రపంచంలో అత్యంత ఎక్కువ ప్రజాస్వామ్య దేశం, గొప్ప రాజ్యాంగం మనది అని గతంలో వ్యాఖ్యలు చేసి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 లేకుంటే ఏ పాలకులు తెలంగాణ ఇవ్వలేకపోయే వాళ్ళని నాడు ఘంటా పథంగా చెప్పిన సీఎం నేడు నాలుక తాటి మట్టలాగా మారి ఇప్పుడు ఇంత దారుణంగా వ్యవహరించడాన్ని ప్రజలు ఖండించాలన్నారు. రాజ్యాంగంలోని ఏ అంశాలు ప్రస్తుతం పనికి రావో తేల్చాలన్నారు. పాత రాజ్యాంగం కోసం పరితపించే వారి ఆధ్యాత్మిక దైవం చినజీయర్ స్వామి కులాలు ఇలాగే ఉండాలి. ఏ కులం పని ఆ కులం చేయాలి అంటూ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందేనని,ఆయన ఆదేశాల మేరకే సీఎం మాట్లాడినట్లు విధితమవుతుందన్నారు. పాత రాజ్యాంగం అంటే మనుస్మృతి ఇది చాతుర్వర్ణ వ్యవస్థ కుల వ్యవస్థ దోపిడీ అణిచివేత నిరంతరంగా కొనసాగాలని ఉద్దేశ్య పూర్వక వ్యాఖ్యల లాగా ఉన్నాయన్నారు. కేసీఆర్ తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించు కోవాలని,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కేసీఆర్ తరం కాదని వ్యాఖ్యానించారని కానీ వారి అసలు ఉద్దేశ్యం రాజ్యాంగాన్ని రద్దు చేయడమేనని చెప్పారు. కేసీఆర్ మాటలన్నీ మేకపోతు గాంబిర్యమే కానీ మధపుటేనుగు వలే బీజేపీ రాజ్యాంగాన్ని నులిపివేస్తుందన్నారు. బీజేపీ విధానాలతో రాజ్యాంగానికి మరింత ముప్పు పొంచి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ నోరు జాగ్రత్త పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. మిత్రపక్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ ,సిపిఐ మండల పార్టీ కార్యదర్శి యంగల ఆనందరావు, కలకోట మత్స్య శాఖ అధ్యక్షులు బలుగూరి అచ్చయ్య, నాలుగో వార్డు సభ్యులు ధర్నాసి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ తోటపల్లి సల్మాన్, మాజీ ఉపసర్పంచ్ బందెల ముత్తయ్య, సిపిఐ నాయకులు మాతంగి శ్రీనివాసరావు, కలకోట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు జంగం రాజేష్, తోటపల్లి కోటి, దుంపల విజయ్ రాజు ,యంగల ఆనందరావు, బాలయ్య, నారపోగు ఏసు, తోటపల్లి రత్నాకర్, చావల యేసుపాదం, మేకల అంజి జంగం ప్రవీణ్ బండి రాజేష్ ,రమేష్ అబ్బూరి అజయ్ ,కటికల శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లేనిదే మనం లేము



ఇబ్రహీంపట్నం పిబ్రవరి తేది 3 ప్రజాపాలన ప్రతినిధి : భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ అంబేడ్కర్ గారిని అవసమాన పరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తుర్కయంజాల్ కూడలి వద్ద నున్న డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం తో పాటు భీం దీక్ష బిజెపి ఎస్సిమోర్చా అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందీ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు పాల్గొన్న వనపర్తి జిల్లా ఇంచార్జి బోసుపల్లి ప్రతాప్ గారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి గార్లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖమంత్రి భారత రాజ్యాంగాన్ని మొత్తాన్ని మార్చాలనడం రాజ్యాంగాన్ని రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ గారిని అవమాన పరచడమే అని ఆయన అధికారం లోకి వచ్చిన ఈ 7 సంవత్సరాలలో కనీసం అధికారికంగా కానీ అనధికారికంగా కానీ జయంతి వర్ధంతి కి పూల మాలకుడా వేయని ఆయన ఇలా మాట్లాడడం చాలా విడ్డురామని, రాజ్యాంగ బద్ధమైన ముఖ్యమంత్రి హొదాలి ఉండి అలా మాట్లాడం తగదని అతని పైన దేశ ద్రోహం కేసు పెట్టాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో కొత్త అశోక్ గౌడ్ రాష్ట్ర నాయకులు కొండ్రు పురుషోత్తం,సానేం అర్జున్ గౌడ్,నోముల కార్తిక్ గౌడ్, శ్రవణ్ కుమార్ గౌడ్, నల్లవెల్లి నిరంజన్ రెడ్డి, జిల్లా బిజెపి కోశాధికారి కొత్త రాంరెడ్డి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు తూళ్ళ నర్సింహ గౌడ్ జిల్లా యువమోర్చా నాయకులు మల్లెల ప్రేమ్ సాయి మల్లెలు దేవేందర్, మాడుగుల బాలకృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శి యంజాల శ్రీనివాస్ రెడ్డి నాయిని చంద్రమోహన్, దాసుగారి వెంకటేష్, కంచనాని దాస్, యువమోర్చా నాయకులు ఎలిమినేటి నర్సింహారెడ్డి విశాల్ గౌడ్ నిట్టూ శివ మారగౌని సునీత మల్లెల రమేష్ పాల్గొన్నారు.

## వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం




మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి03, ప్రజాపాలన: ఆర్యవైశ్యుల కులదేవత శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో గురువారం వాసవీ మాత ఆలయం లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వాసవీక్లబ్, వాసవి వనితాక్లబ్, వాసవి కపుల్స్ క్లబ్, వాసవి యూత్ క్లబ్ లు సంయుక్తంగా వాసవీ మాత ఆలయంలో అమ్మవారికి ఓడిబియ్యం, చీర సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు వామనభట్ల బాలకృష్ణ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్క రోజు వాసవీ దీక్షను నలభై మంది భక్తులు స్వీకరించారు. వారు బుధవారం సాయంత్రం వంచిర్యాల పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా గురువారం సాయంత్రం వాసవీ మాత ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి ప్రత్యేకంగా మంగళహారతులు నివేదించి అనంతరం వాసవీమాత పారాయణం, చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రెండు రోజుల పాటు అన్నదాతలుగా రావుల శ్రీదేవి సత్యనారాయణ, ముక్తా వేణుగోపాల్, వుత్తూరి లలిత చంద్రశేఖర్ దంపతులు సహకరించారు. ఈ కార్యక్రమాలలో వాసవీక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు ముక్తా శ్రీనివాస్, అంతర్జాతీయ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సిరిపురం శ్రీనివాస్, దొంతుల ముఖేష్, క్యాబినెట్ కోశాధికారి పూల్లూరి బాలమోహన్, వి కె ఎస్ పి జిల్లా ఇంచార్జి అప్పాల శ్రీధర్, రీజియన్ ఛైర్మన్ పుత్తూరి రమేష్, జోన్ ఛైర్మన్లు కాచం సతీష్, కొంకుముట్టి వెంకటేష్, నాగిశెట్టి జ్యోతి, వాసవీక్లబ్ అధ్యక్షులు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, కోశాధికారి మల్యాల శ్రీనివాస్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గౌరిశెట్టి ధనలక్ష్మి, కార్యదర్శి గంప వాసవి, కోశాధికారి కటకం సునీత, కపుల్స్ క్లబ్ అధ్యక్షులు గడ్డం రమాదేవి రమేష్, కోశాధికారి బజ్జూరి శ్రీవాణి శ్రీనివాస్, యూత్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల యోగేశ్వర్, కోశాధికారి బోనగిరి సాయి, వాసవి క్లబ్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ భారత రాజ్యాంగాన్ని అవమాన పరిచే విధంగా మాట్లాడడం దుర్మార్గమైన చర్య

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు



బోనకల్, ఫిబ్రవరి03 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బోనకల్ ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహం ముందు కెసిఆర్ దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.అలాగే అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడడం దుర్మార్గమైన చర్య అని,కేసీఆర్ యావత్ ప్రజలను మోసపూరిత హామీలతో మోసం చేయడమే కాక,అవమాన పరిచే విధంగా మాట్లాడిన తీరు పట్ల తక్షణమే రాష్ట్రపతి,గవర్నర్ జోక్యం చేసుకుని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.యూత్ నాయకులు భద్రు నాయక్ మాట్లాడుతూ నిరుద్యోగులకు కేసీఆర్ చేసిన మోసానికి ట్యాంక్ బండ వద్దగల అంబెద్కర్ విగ్రహం దగ్గర ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్,మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య భద్రునాయక్,మండల సేవదల్ అధ్యక్షుడు చింతేటి సురేష్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేగల వేలాద్రి,కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టం పుల్లయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు జంగంరాజేష్,దారెల్లి రాకేష్,జనప్రియ కుమార్,చందు,వివిధ గ్రామాలకాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## హై లైఫ్ 150 పడకల ప్రవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి హరీష్ రావు



శేరిలింగంపల్లి -ప్రజా పాలన /న్యూస్ ::పేద,మధ్యరగతికి కార్పొరేట్ వైద్యం తక్కువ ఫీజుతో అందించడం అభినందనీయమని రాష్ట్ర ఆర్థిక,వైద్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు.గురువారం మియాపూర్ మాతృ శ్రీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హై లైఫ్ 150.పడకల.ప్రవేట్ ఆసుపత్రిని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే గాంధీ తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఆధునిక వసతులు ప్రపంచస్థాయి టెక్నాలజీ పరికరాలు అనుభవం కలిగిన వైద్య బృందం తో మంచి వైద్యాన్నీ ప్రజలకు అందించాలని యాజమాన్యాని కోరారు. సామాన్య మధ్య తరగతి ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా కార్పొరేట్ వైద్యం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యం తో హై లైఫ్ హాస్పిటల్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ శివమోహన్ రెడ్డి మేనేజింగ్ పార్టనర్స్ బి ధర్మారావు,డైరెక్టర్స్ ఎన్.వాణిరెడ్డి,బి.దివ్య సీఈఓ శ్రీకాంత్ లు అన్నారు. 5ఫ్లోర్స్ లలో 150.పడకలతో అత్యాధునిక సౌకర్యాలతో.కార్పొరేట్ వైద్యం అందిస్తామని వారు తెలిపారు.అన్ని.ల్యాబ్ థియేటర్స్ల,పరిక్షాకేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్స్ జగదీశ్వర్ గౌడ్,పూజిత జగదీశ్వర్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నే శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు బండి రమేష్,కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి,పురుషోత్తం యాదవ్,గోలి శ్రీనివాస్ నాయుడు,అనిల్ సాంబశివరావు,కిరన్ యాదవ్,మూర్తి, పాల్గొన్నారు.

## సీసీ రోడ్ ఎర్త్ వర్క్ పనులను పరిశీలన చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి -ప్రజాపాలన /న్యూస్ ::శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో శ్రీరామ్ నగర్ రోడ్డు నెంబర్ 1 లో జరుగుతున్న సీసీ రోడ్డు 40 లక్షల అంచనా వ్యయ పనులను కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ స్వయంగా పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న సి.సి రోడ్డు నాణ్యవంతంగా ఉండాలని త్వరగా పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. స్థానిక ప్రజలు కాలనీవాసులు కరెంటు స్థంబాలు కావాలని ఆడిగిన వెంటనే తక్షణమే స్పందించి ఎలక్ట్రికల్ ఏఈ తో మాట్లాడి కరెంటుస్తంభాలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు శ్రీరామ్ నగర్ ప్రజలకు ఏ అవసరం ఉన్న వెంటనే స్పందిస్తానని హామీ ఇచ్చారు. శ్రీ రామ్ నగర్ కాలనీ అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉందని టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని అన్న విషయం అందరూ గుర్తుంచుకోవాలని గత పాలకులు మీ కాలనీ పట్టించుకునే లేదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ,ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డి, నర్సి రెడ్డి,క్రాంతి,రవి,వేంకటేశ్వర రావు.జీహెచ్ ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పార్థివదేహానికి నివాళు లర్పించిన టిఆర్ఎస్ నాయకులు....



ఎర్రుపాలెం ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి:గురువారం నాడు చొప్పకట్ల గ్రామానికి చెందిన వేమీరెడ్డి రంగారెడ్డి తండ్రి నాగిరెడ్డి పరవదించినారు. ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపిన మధిర వ్యవసాయ మార్కెట్ మాజి చైర్మన్ చావా రామకృష్ణ. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివ, చొప్పకట్లపాలెం గ్రామ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనార్దన్ రెడ్డి, తుపాకుల నాగేశ్వరావు, పల్లికంటి సుధీర్, ఇనపనూరి భాస్కర్, పల్లెకంటి సుబ్బయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసిన విద్యార్థి సంఘం నాయకులు



మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 03, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా ప్రభుత్వ బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసిన విద్యార్థి సంఘం నాయకులు ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరల వంశీ మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచికరంగా అన్ని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తూ విద్యార్థుల ఎదుగుదలకు దోహదపడుతూ మధ్యాహ్నం భోజన నిర్వాహకుల పనితీరు చాలా బాగుందని, రుచికరమైన వంటలు వండి పెడుతున్నారని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వంటలు వండి విద్యార్థులు వడ్డిస్తున్నారని,రాష్ట్రంలో ఉన్న ప్రతి పాఠశాలలో మంచి పోషక విలువలతో ఉన్న ఆహారాన్ని అందిస్తున్నందుకు కేసీఆర్ కు పాఠశాల లో ఉన్నా పారిశుద్ధ్య కార్మికులు పాఠశాల పరిసరాలను తరగతి గదులను, టాయిలెట్స్ ని శుభ్రంగా ఉంచుతూ ఏ విద్యార్థి కూడా కోవిడ్ బారిన పడకుండా చర్యలు తీసుకున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బొడ్డుపెల్లి శశికుమార్, శివతేజ, సాయి పాల్గొన్నారని తెలిపారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## తొలిపొద్దు

రిక్షాకు రూపాయిన్నర చెబితే రూపాయికి రమ్మని అడిగితే ఎప్పుడైనా ఎక్కిన మొఖమేనా అని తిట్టే వాళ్లు. రిక్షా నడిపే కార్మికుడు తనది కారు లేదా గుర్రాల రథం నాది అన్నట్టు గర్వంగా, గర్విస్టులుగా వుండేవాళ్లు. అరటిపళ్ళు అమ్మడమే చాలా పెద్ద బిజినెస్ చేస్తున్నట్టు, సేట్ అయినట్టు ఈసడించే వాళ్లు. వీరిలో ఎక్కువ మంది ముస్లింలు. ముస్లింల భాష దాష్టికంగా వుండేది.

ఇంట్లో నులకమంచాలు ఉండేవి. ఈతాకు నారుతో నులక అల్లి తెచ్చేవాల్లు. పొద్దున్నే లేవగానే మంచాలు లేపి గోడపక్కకు పెట్టడం, అరుగుమీద పెట్టడమో చేసేవాళ్ళం. దాంతో ఇల్లంతా మల్లీ వాడుకోవడానికి పనికివచ్చేది. ఇంట్లో మంచంలో నల్లులబాధ చాలా ఎక్కువగా ఉండేది. నల్లులు మంచం కోళ్ళలోనే గాకుండా, గోడల్లో దాగి ఉండేవి. గ్యాస్ నూనె దీపాన్ని ఆ గోడకు చూపిస్తే రాలి చచ్చిపోయేవి. కట్టెపుల్లను కాల్చి గోడ రంధ్రాల్లో తిప్పేవాళ్ళం. రంధ్రం చుట్టూత రక్తపు మరకలు అయ్యేవి. నల్లులతో నిద్రపట్టేది కాదు. దద్దుర్లు వచ్చేవి. దోమలు తక్కువేమీ లేవు.

పొద్దంతనేమో ఈగలమోత, రాత్రి దోమలమోత. నల్లులబాధ. అటకలమీంచి అటు ఇటూ తిరిగే ఎలుకల బాధ. అందుకని రాత్రంతా గ్యాస్‌నూనె దీపం వెలిగించుకొని ఉండేవాళ్ళం. కందిల్ వెలుగులో బీడీలు చేయడం, చదువుకోవడం. బోర్లా పడుకొని, కాళ్ళు ముడుచుకొని ఎక్క వెలుగులో చదువకునేవాళ్ళం. తెల్లవారి లేచి ముక్కు చీదితే దీపం తాలూకు గ్యాస్ పొగ పట్టుకొని నల్లగా చీమిడి కారేది. వానాకాలంలో ఈగలు, దోమలతోపాటు, వాగులో పారే నీటిలో జలగలు, అప్పలాల గుబ్బాలు, ఇంటి చుట్టూతా చేరేవి. జలగలు ఒక పట్టాన పట్టుకుంటే విడిచేవి కావు.

కాలకృత్యాలకు బయలు ప్రదేశంలోకి వెళ్ళినప్పుడు వానాకాలంలో జలగలు ఎప్పుడూ ఎక్కడ పట్టుకుంటాయో భయం. పందులు కుమ్మినంత పని చేసేవి. పిడుకలు, తాటిబుర్రలు, టేకు కట్టెలు పొట్టు పొయ్యితో ఇల్లంతా మసి బారేది. దండెంమీది బట్టలు రంగుమారేవి. ఎంత ఉతికినా ఆ పొగరంగు పోయేవికాదు. పొగచూరిన బట్టలు వేసుకుంటే అవమానాలు ఎదురయ్యేవి. సబ్బులు తక్కువ. కుంకుడుకాయలు ఏరుకొచ్చి వాడుకునేవాళ్లం. ముందే చెప్పినట్టు రేగడిమట్టితో షాంపులాగా తల రుద్దుకునేవాళ్ళం.

మగవాళ్ళకు కాలకృత్యాలకు బయలుప్రదేశం కష్టంగా ఉండేది. ఇక ఆడవాళ్ళ సంగతి చెప్పనవసరం లేదు. బయలు ప్రదేశంలో కాలకృత్యాలవల్ల నీరు కలుషితమై అమీబియాసిస్, విరేచనాలు, కడుపునొప్పి వంటి రోగాలు వస్తాయని తెలియదు. కాళ్ళకు చెప్పులు లేకుండా అలా బయలు ప్రదేశంలో పోయిరావడంవల్ల అనేక అంటువ్యాధులు వచ్చేవనే విషయం తెలియదు. కడుపునొప్పి వచ్చినపుడు టక్కలి ఆకు, ఎల్లిపాయ, కారం దంచి గోలి చేసి మింగించేవాళ్ళు. ఇంకా బాగా కడుపునొప్పి వేస్తే నాభి పడిపోయిందని వెల్లికలా పడుకోపెట్టి వేడినీళ్ళ ముంతతో బొత్తమీద ఒక బట్టవేసి కాపడం చేసేవాళ్ళు. అప్పుడప్పుడు నడుముచుట్టూతా పంచచుట్టి అటూ ఇటూ బిగించి తిప్పేవారు. అలా కడుపునొప్పి తగ్గుతుందని భావించేవారు. కొన్ని తెలిసీ, కొన్ని తెలియక ఇలాంటి అనారోగ్యాలు, మూఢ విశ్వాసాలు, నాటు చికిత్సలు కొనసాగుతూ వచ్చాయి. జ్వరం వస్తే ఉపవాసం ఉండేవాడు తాత. నిండా దుప్పటి కప్పుకొని పడుకునేవాడు. చెమటపోసి రెండ్రోజులకు జ్వరం తగ్గేది. కాని పిల్లలకు జ్వరం వస్తే ఏం తింటలేడు అని, బజ్జీలు, మిరపకాయ బజ్జీలు చేసి తినమని బతిమాలేవారు. అవి జ్వరం వచ్చినప్పుడే అసలే మంచివికావని తెలిసేది కాదు. ఏది ప్రియమైన వస్తువో అది మంచిది కావచ్చుని భావనతో ఇలా చేసేవారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## గ్రామంలో కరోన నివారణ శానిటేషన్ పిచికారి



బీరుపూర్, ఫిబ్రవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ తుంగూర్ గ్రామంలో సర్పంచ్ గుడిసే శ్రీమతి జితేందర్ యాదవ్ అధ్వర్యంలో కరోనా వైరస్ నివారణ దృష్టలో పెట్టుకొని గ్రామంలో సానిటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## దేవరపల్లి వెంకట పిచ్చమ్మ సేవలు మరువలేనివి

**మాజీ ఎంపీ పొంగులేటి**



మధిర ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు సీనియర్ లాయర్ దేవరపల్లి సుబ్రహ్మణ్యం గారి తల్లివెంకట పిచ్చమ్మ సేవలు మరువలేనివని మాజీ ఎంపీ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రముఖ సీనియర్ న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఇటీవల దేవరపల్లి సుబ్రహ్మణ్యం మాతృమూర్తి వెంకట పిచ్చమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈరోజు దేవరపల్లి సుబ్రమణ్య కుటుంబాన్ని పరామర్శించి వెంకట పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి జిల్లా నాయకులు కోటా రాంబాబు యన్నం కోటేశ్వరావు దేవిశెట్టి రంగారావు పల్లపోతు ప్రసాదరావు రేగళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి కెసిఆర్ కి బొమ్మలలో కాంగ్రెస్ నాయకులు తగలబెట్టారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కమిటీ రాసిన రాజ్యాంగాన్ని విస్మరించారని రాజ్యాంగాన్ని తిరగరాస్తాం అని అనడం అవమానించడం మంచిది కాదని తాండూర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు శుక్రవారం తాండూర్ బషీరాబాద్ లలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రోజురోజుకు పోయి తప్పి మాట్లాడుతున్నారని అన్నారు రాజ్యాంగాన్ని అవమానపరిచిన విధంగా మాట్లాడడం మంచిది కాదని అన్నారు అంబేద్కర్ కమిటీ ఎంతో కష్టపడి భారత ప్రభుత్వం నియమించిన రాజ్యాంగాన్ని రాశారని ఎన్నో దేశాలు తిరిగి రాశారని చెప్పారు రాజ్యాంగాన్ని విస్మరించడం మంచిది కాదని అన్నారు యూత్ కాంగ్రెస్ నాయకులు జగదీష్ మాట్లాడుతూ నియోజకవర్గ యూత్ నాయకులు అశోక్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న స్థలం పరిష్కరించే విధంగా ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ ఏఐసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేయగా వారిని బషీరాబాద్ విద్యా చరణ్ ఆధ్వర్యంలో పోలీసులు కస్టడీలోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని విడిచి పెట్టారు హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు శంకరయ్య మా జన సంరక్షణ సమితి కృష్ణ మాదిగ ఇతరులు పాల్గొన్నారు

## టీబీ వ్యాది కి విలువైన ప్రభుత్వమందులు ఉచితం




మధిర ఫిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి : మధిర టౌన్ లో ఎస్ సి కాలనీ 11 వార్డు నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున జిల్లా క్షయ నివారణసంస్థ తరపున పిహెచ్సి దెందుకూరు వైద్య అధికారులు డా వెంకటేష్ డా శశిధర్ సూచనలు మేరకు మధిర మండల్ టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య బృందం క్షయ వ్యాది పై సంపూర్ణ అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిది గా 11వార్డు కౌన్సిల్ శ్రీమతి గద్దల మాధురి హాజరై తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ తరుపున ఆరోగ్య సిబ్బంది చే విలువైన టీబీ వ్యాది మందులు టీబీ నివారణ నిమిత్తం ఇస్తున్నారు కనుక ఎవరికైనా క్షయ వ్యాది లక్షణాలు ఉంటే తేమడ పరీక్షలు చేయుంచు కొని నివారణ మందులు వాడ వలెను అని ఆమె తెలిపినారు. అనంతరం హెచ్ఎస్ లంకా కొండయ్య టీబీ వ్యాది చిత్ర పటాలు ద్వారా ప్రజలను చైతన్య పరిచి ఇంటింటికి తిరుగుతూ వ్యాదిలక్షణాలు ఉన్న వారిని గుర్తించి స్పుటుం డబ్బాలు పంపిణి చేసినారు. ఈకార్యక్రమంలో హెచ్ఎస్ సుబ్బలక్ష్మి ఎఎన్ఎమ్ లు వి విజయ్ కుమారి విజయ్ లక్ష్మి ఆశ లు సమీపా రజిని సుజాత మార్థమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం.....



ఎర్రుపాలెం ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి:మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. రాజ్యాంగం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కెసిఆర్ ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ తెచ్చుకొని ముఖ్యమంత్రిగా పదవి అనుభవిస్తూ అదే రాజ్యాంగాన్ని మార్చాలని కెసిఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ దిష్టిబొమ్మను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ మాదిగ, మండల అధ్యక్షులు మేకల రమేష్ మాదిగ, సునీల్ మాదిగ, శ్యామ్ సుందర్ మాదిగ, దేవరకొండ వెంకటేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామీ 15 వ వార్షికోత్సవం లో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి– ప్రజా పాలన /న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గూడా గల శ్రీ అభయాంజనేయ స్వామీ దేవాలయం 15 వ వార్షికోత్సవం లో ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువతో సన్మానించి, సత్కరించటం జరిగింది. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామీ 15 వ వార్షికోత్సవం లో ప్రత్యేక పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు.ఆలయాలు మానసిక ప్రశాంతతకు ఎంతగానో దోహదపడతాయని, ప్రజలపై స్వామి వారి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు. కరోనా పూర్తిగా అంతమై ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ చేస్తానని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి , సీనియర్ నాయకులు యాదయ్య, ప్రకాష్,ప్రసాద్,నర్సింగ్ రావు, ఆలయ పాలకవర్గం జక్కుల యాదవ రావు , జక్కుల నర్సింగ్ రావు, జక్కుల రమేష్ , జక్కుల సహదేవ్, అర్చకులు మరి0కంటి రఘునాథ్ చార్యులు, కాలనీ వాసులకు, స్థానిక నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.....



ఎర్రుపాలెం ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి:రాజ్యాంగం మీద ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం నాడు ఎర్రుపాలెం మండలం బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు మొక్కపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇది అతని దురహంకారానికి నిదర్శనమని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా సభ్యులు పుప్పాల చంద్రమౌళిలేశ్వర రావు, పింగళి శ్రీనివాసరావు ,దేవరకొండ కోటేశ్వరరావు పిట్టల గోపాలరావు, కన్నా రామకృష్ణ ,గోపాల్ రావు ,రమేష్ రంగారావు, శివమణి రెడ్డి.రామకృష్ణ గౌడ్ ,మిరియాల నాగేశ్వరరావు ,రమేష్ బొక్కరమేష్ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ ఉత్సవాలు



మధిర ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు శ్రీ వాసవి అమ్మవారి దేవాలయంలో మొదటి రోజు ఉత్సవాల్లో భాగంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా ఉదయం 8:00 లకు వాసవి పతాక ఆవిష్కరణ మరియు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు శ్రీమాన్ శేషాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారుఅనంతరం ఆలయ కమిటీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు మొదటి రోజు కావడం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దిగ్విజయం చేశారని భక్తులు అమ్మవారి కృపకు పాత్రులై అయ్యారనిఆలయ కమిటీ తెలిపింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారుఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్ మోహన్ రావు, దేవాలయ కమిటీ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము నందు దాతలు సహకారం తో సాయి ప్రసాదం అన్నదానం వితరణ



మధిర ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో సాయిబాబా సన్నిధిలో ప్రతీ వారం గురువారం జరిగే అన్నదానందాతల సహకారంతో అన్నదానం జరుగుతుందని అదేరోజు సాయంత్రం సాయి పల్లకి సేవ భజన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ తెలిపిందిఈ కార్యక్రమం భక్తులు సేవా కార్యక్రమం గా భావిస్తూరీ సాయిదీవెనలు ఉంటాయని కమిటీ వారు తెలిపారు దాతలు సహకారం శ్రీ ప్లవ నామ సంవత్సరం, మాఘ మాసంవిదియ మాఘ మాసం శ్రీ దివ్య షిర్డీ సాయిబాబా దేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం దాతలురంగా హనుమంతరావు మధులతకుటుంబంమిరియాల స్వాతి వెంకటరమణ గుప్తా, లావణ్య రిత్విక్ గుప్తా కుటుంబం వేముల అనంతరావు కల్పన, సాయి గోపాల్‌లివారి కుటుంబంహాజరు భరత్ కుమార్, శరత్ సాయిలికుటుంబంచలవాది అప్పారావు (శ్రీను) కుటుంబంరాయపూడి మహేష్ కుమార్ నాగభూషణంలికుటుంబంనల్లమల అమర్నాధ్, ఉమా మహేశ్వరిలిచలసాని క్రితిక్ పుట్టినరోజునంబూరి శ్రీహరి మనవడులివారి కుటుంబాలుఅన్న ప్రసాదం వితరణ చేసినారుఅనంతరం దాతలు ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయి సన్నిధిలో అన్నదానం పేదలకు చేయటం సాయి కృప ఉంటుందని దీవెనలతో బాబా ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు కోరారులిఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు, పబ్బతి నాగేశ్వరరావు, సత్యవతి, భక్తులుచే అన్నదాన వితరణ చేసినారు మరియు కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## జీళ్ళచేరువు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కోనేరు పునర్నిర్మాణ శంకుస్థాపన..



పాలేరు పిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం కిమ్స్ హిస్పిటల్ డాక్టర్ శ్రీ కృష్ణ కిషోర్ 3 లక్షల తో కోనేరు ను పునర్నిర్మాణం చేయిస్తున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో చైర్మన్ బొడ్డు నరేందర్, ఈఓ నారాయణా చార్యులు, సీతా రామ చంద్ర స్వామి ఆలయ చైర్మన్ చెన్న వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ రామదాసు, అర్చకులు బాలాజీ, పవన్ ,యాదగిరి, రాములు,వెంకన్న, పద్మ, సతెమ్మ పాల్గొన్నారు.

## శ్రీనిధి డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు: టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్

మధిర ఫిబ్రవరి 3 ప్రజా పాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు శ్రీనిధి డిగ్రీ కళాశాలలోమాదక ద్రవ్యాలు వాటిని వాడటం వల్ల కలిగే అనర్ధాలు పై అవగాహన సదస్సు నిర్వహించిన మధిర టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూఈరోజు మాదక ద్రవ్యాలు వాటి వాడకం వలన యువత పై వాటి ప్రభావం ఎక్కువగా పడుతుందని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాల విద్యార్థుల గురించి కొన్ని అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు తెలిపారు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ మరియు కళాశాల అధినేత అనిల్ కుమార్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు


# మళ్లీ మొదటికి వచ్చేసిన సినిమా విడుదల తేదీలు..!

## కొత్త ఇంట్లోకి వెళుతోన్న కన్నడ బ్యూటీ!



ఇప్పుడు రష్మిక టైమ్ బాగుంది .. తెలుగుతో పాటు హిందీ .. తమిళ సినిమాల్లోను బిజీ అవుతోంది. తెలుగులో కెరియర్ ను మొదలుపెట్టిన దగ్గర నుంచి వరుస విజయాలను అందుకున్న ఈ బ్యూటీ ఇటీవల 'పుష్ప' సినిమాతో పాన్ ఇండియా విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఇక బాలీవుడ్ లో కూడా సినిమాల సంఖ్యను పెంచుకునే పనిలో పడింది. అక్కడ షూటింగ్స్ కి వెళ్లినప్పుడు హోటల్స్ లో ఉండటం ఎందుకని క్రితం ఏడాదిలో ఒక ఇల్లు కొనేసింది. అక్కడే ఉంటూ సినిమాలను చక్కబెట్టాలని నిర్ణయించుకుంది.అయితే తాజాగా ఆమె కొత్త ఇంట్లోకి మారుతున్నట్టుగా సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టింది. సామాన్లు ప్యాక్ చేసే పనిలో సతమతమవుతున్నానని చెప్పింది. అందుకు సంబంధించిన ఫొటోను కూడా షేర్ చేసింది. అయితే ఎక్కడికి ఈ సామాన్లు షిఫ్ట్ చేస్తుందనే విషయం మాత్రం చెప్పలేదు. ఇంతవరకూ అద్దె ఇంట్లోనే ఉంటూ వచ్చిన రష్మిక ఇప్పుడు సొంత ఇంట్లోకి వెళుతుందా? లేదంటే ప్రస్తుతం ఉంటున్నది సొంత ఇల్లే అయినా అంతకంటే పెద్ద ఇల్లు తీసుకుని అందులోకి షిఫ్ట్ అవుతుందా? అనేది సందేహం. మొత్తానికైతే అమ్మడు కొత్త ఇంట్లోకి మారుతుందనే విషయం మాత్రం స్పష్టం. ఇక ఈ సామాన్లు కొత్త ఇంట్లో సర్దేసిన తరువాత మరో ఫొటో పోస్ట్ చేస్తూ అసలు విషయం చెబుతుందేమో చూద్దాం. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని అన్నట్టు క్రేజ్ ఉండగానే ఏ భాషలో సినిమాలు చేస్తుంటే అక్కడ ఇళ్లు కొనేయాలనేది ఇప్పటి హీరోయిన్ల పాలసీగా కనిపిస్తోంది. ఆ తరువాత అవకాశాలు తగ్గినా సొంత ఇళ్లు మాత్రం మిగిలిపోతాయి .. స్థిరాస్తుల రేట్లు పెరిగిపోతాయి. మన హీరోయిన్లు అందగత్తెలేగాని అమాయకులేం కాదుగదా.ఇక రష్మిక తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'ఆడవాళ్లు మీకు జోహార్లు' సిద్ధమవుతోంది. శర్వానంద్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకి కిషోర్ తిరుమల దర్శకత్వం వహించాడు. ఈ సినిమా తరువాత ఆమె 'పుష్ప 2' సినిమా చేయనుంది. మార్చి నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది.హిందీలో ఆమె చేసిన రెండు సినిమాలు కూడా ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇక తెలుగులో ఎన్టీఆర్ .. తమిళంలో విజయ్ చేయనున్న సినిమాల్లో కథానాయికగా రష్మిక పేరు వినిపిస్తోంది. ఇక ఈ సుందరి మరెన్ని కొత్త ప్రాజెక్టులను పట్టేస్తుందో చూడాలి.

## అశోకవనంలో అర్జున కళ్యాణం" టీజర్ కి విశేష స్పందన




విశ్వక్ సేన్ హీరోగా రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్ గా విద్యా సాగర్ చింత దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం అశోకవనంలో అర్జున కళ్యాణం. డిజిటల్ పతాకం పై ఈ చిత్రాన్ని బాపినీడు బి మరియు సుధీర్ ఈదర లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి బీవీఎస్ఎన్ ప్రసాద్ సమర్పకులు గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం టైటిల్ ను ప్రకటించినప్పటి నుండి సినిమా పై ఆసక్తి నెలకొంది.తాజాగా ఈ చిత్రం నుండి టీజర్ ను చిత్ర యూనిట్ విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ టీజర్ కి భారీ రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకు 3 మిలియన్స్ కి పైగా వ్యూస్ రావడం విశేషం. జయ్ క్రిష్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఎఫ్3" సాంగ్స్ హంగామా ఫస్ట్ లిరికల్ వీడియో కి డేట్ ఫిక్స్!




విక్టరీ వెంకటేష్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, తమన్నా భాటియా, మెహ్రీన్, సునీల్, రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఎఫ్ 3. ఎఫ్ 2 చిత్రం కి కొనసాగింపు గా వస్తున్న ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అనీల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రిలీజ్ డేట్ పై క్లారిటీ ఇచ్చిన మేకర్స్, తాజాగా చిత్రం లోని పాటలను ఒక్కొక్కటి గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి మొదటి లిరికల్ సాంగ్ కి సంబంధించి ఒక అప్డేట్ ను చిత్ర యూనిట్ ఇవ్వడం జరిగింది. లబ్ డబ్ లబ్ డబ్ డబ్బు లిరికల్ వీడియో ను ఫిబ్రవరి 7 వ తేదీన విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించడం జరిగింది. ఎఫ్ 3 సాంగ్స్ హంగామా షురూ కావడం తో సినిమా కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 28 వ తేదీన విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.



టాలీవుడ్ లో డేటా రెండు రోజులుగా విడుదల తేదీల జాతర నడుస్తోంది. గతంలో వాయిదా పడిన పెద్ద సినిమాలు.. ఇప్పుడిప్పుడే రెడీ అయిన చిత్రాలు అన్నీ రిలీజ్ డేట్స్ ని అనౌన్స్ చేస్తున్నాయి. పరిస్థితి ఎలా ఉ ంటుందో అని ఒకేసారి రెండు డేట్స్ మీద ఖర్చీఫ్స్ వస్తున్నారు. రేపు ఫిబ్రవరి 4 మొదలుకొని మే 20వ తేదీ వరకు విడుదల తేదీలు ప్రకటించబడ్డాయి. ఇందులో పలు పాన్ ఇండియా సినిమాలతో పలు క్రేజీ మీడియం రేంజ్ చిత్రాలు కూడా ఉన్నాయి. అయితే రిలీజ్ డేట్స్ విషయంలో పరిస్థితి మళ్లీ మొదటికి రాబోతోందనే కామెంట్స్ ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్నాయి.కరోనా నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లో పరిస్థితులు వేర్వేరుగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి షరతులు లేకపోయినా.. ఆంధ్రప్రదేశ్ లో కోవిడ్ నిబంధనలను మరో రెండు వారాల పాటు పొడిగించారు. దీని వల్ల ఏపీలో 50 శాతం ఆక్యుపెన్సీ మరియు నైట్ కర్ఫ్యూ ఫిబ్రవరి 14 వరకు కొనసాగనున్నాయి. ఇది టాలీవుడ్ కు ఇబ్బందికరమైన అంశమే. ఆక్యుపెన్సీ వల్ల పెద్దగా సమస్య లేకపోయినా.. రాత్రిపూట ఆంక్షల కారణంగా సెకెండ్ షో వేసుకోవడానికి అవకాశం లేకపోవడం సమస్యే అని చెప్పాలి. ఈ నేపథ్యంలో ఆంధ్రా రీజన్ లో వచ్చే వారం రాబోయే సినిమాలను విడుదల చేయడానికి నిర్మాతలు వెనుకంజ వేస్తున్నారని టాక్ వినిపిస్తోంది.ఫిబ్రవరి 11న అనేక సినిమాల విడుదలలు ప్లాన్ చేసారు. అందులో మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఖిలాడీ' సినిమా కూడా ఉంది. ప్రమోషనల్ కంటెంట్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ బాగా జరిగింది. ఆంధ్ర ఏరియా సుమారు 10 కోట్ల రేషియోలో విక్రయించారని టాక్. ఇప్పుడు 50 శాతం ఆక్యుపెన్సీ - రోజుకు మూడు షోలే అంటే బయ్యర్లకు ఇబ్బందులు తప్పవు. ఇలాంటి పరిస్థితుల్లో 'ఖిలాడి' చిత్రాన్ని మరో వారం పోస్ట్ పోన్ చేసి.. ఫిబ్రవరి 18న విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని టాక్నడుస్తోంది.అలానే సితార బ్యానర్ లో రూపొందిన 'డీజే టిల్లు' చిత్రాన్ని కుదిరితే ఫిబ్రవరి 11న రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. కానీ నిన్న విడుదలైన ట్రైలర్ లో డేట్ మెన్షన్ చేయలేదు. ఏపీలో సిచ్యుయేషన్ ని బట్టి రిలీజ్ గురించి నిర్ణయం తీసుకోవాలని మేకర్స్ భావిస్తున్నారని అనుకుంటున్నారు. ప్రస్తుతానికైతే ఆంధ్రలో సెకెండ్ షో లు వేయడం లేదు. షో టైమింగ్స్ మార్చుకుంటే నాలుగు షోలు వేసుకునే అవకాశం ఉంది. కాకపోతే అంత పొద్దున్నే ఆంధ్రాలో సినిమాలు చూడటానికి జనాలు వస్తారా లేదా అనే సందేహాలు ఉన్నాయి.వీటితో పాటుగా ఏపీలో సినిమా టికెట్ రేట్ల వ్యవహారం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. మెగాస్టార్ చిరంజీవి ఇటీవల సీఎం జగన్ మోహన్ రెడ్డితో భేటీ అయి దీనిపై చర్చించారు. త్వరలోనే ఇండస్ట్రీకి మంచిరోజులొస్తాయని చిరు పేర్కొన్నారు. ఆ ఆశాభావంతోనే అందరూ రిలీజ్ డేట్స్ ఫిక్స్ చేసుకున్నారు. కానీ ఇంతవరకు ప్రభుత్వం దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. టికెట్ రేట్లపై ఏర్పాటైన కమిటీ నివేదిక ఎక్కడిదాకా వచ్చిందనే దానిపై స్పష్టత లేదు. ఏపీలో టికెట్ ధరల నిర్ణయం మీదనే 'భీమ్లా నాయక్' విడుదల ఉంటుందని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ రిలీజ్ డేట్స్ విషయంలో గందరగోళం తప్పదని టాక్ వినిపిస్తోంది.




## ఇంట్రస్టింగ్ గా విక్రమ్ "మహాన్" ట్రైలర్




విక్రమ్, అతని కుమారుడు ధృవ్ నటించిన తమిళ చిత్రం మహాన్. ఈ చిత్రం ను నేరుగా ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది. చియాన్ విక్రమ్ గాంధీ మహాన్, శాంతియుతంగా జీవించే ఉపాధ్యాయుడిగా నటించాడు. అతను తన దివంగత తండ్రి ఇష్టానికి వ్యతిరేకంగా మద్యం వ్యాపారంలో గ్యాంగ్‌స్టర్‌గా మారాడు.మహాన్ కొడుకు (ధృవ్) కూడా వ్యాపారంలోకి ప్రవేశిస్తాడు మరియు వారిద్దరూ సిండికేట్‌ను పాలిస్తారు. మహాన్ ఈ కొత్త మార్గాన్ని అనుసరించేలా చేసింది మరియు ఇతర వివరాలు ఏమిటనేది చిత్రం ప్రైమ్ వీడియోలోకి వచ్చినప్పుడు తెలుస్తుంది. పవర్ ప్యాక్డ్ ట్రైలర్ ఆకర్షణీయమైన గ్యాంగ్‌స్టర్ డ్రామాను కలిగి ఉంది. 1996 నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో విక్రమ్ భార్యగా సిమ్రాన్ నటిస్తోంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. సంతోష్ నారాయణన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్ ని ఎలివేట్ చేసింది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన మహాన్ ఫిబ్రవరి 10, 2022న అమెజాన్ ప్రైమ్ వీడియోలో తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడ భాషల్లో ప్రసారం కానుంది.

## మేజర్" రిలీజ్ పై ఎమోషనల్ అప్డేట్ ఇచ్చిన శేష్.!




ప్రస్తుతం పాన్ ఇండియన్ సినిమా దగ్గర ప్రతిష్టాత్మకంగా రిలీజ్ కి రెడీ అవుతున్న లేటెస్ట్ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ ప్రధాన పాత్రలో సాయి మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తున్న చిత్రం "మేజర్" కూడా ఒకటి. దర్శకుడు శశికిరణ్ తిక్క ఈ చిత్రాన్ని మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిస్తున్నారు.అయితే పాన్ ఇండియన్ లెవెల్లో ప్లాన్ చేసిన ఈ సినిమా కోసం చాలా మందే ఎప్పుడు నుంచో చాలా ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ప్రస్తుత కారణాల రీత్యా వాయిదా పడుతూ వస్తుంది. మరి కొత్త రిలీజ్ ఎప్పుడు అనేది ఎదురు చూస్తుండగా హీరో అడివి శేష్ మళ్ళీ ఓ కొత్త అప్డేట్ ని అందించాడు."అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మేజర్ సినిమా సరైన సమయంలో అలాగే సరైన తేదీకే తీసుకొస్తామని ఎందుకంటే అది కేవలం సినిమా కాదు అది నా నిజం. ఇది నా హామీ" అని ఎమోషనల్ పోస్ట్ ద్వారా ఈ కీలక అప్డేట్ ని అందించాడు. మరి మహేష్ బాబు మరియు సోనీ పిక్చర్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్న ఈ చిత్రం కొత్త డేట్ ఎప్పుడు వస్తుందో చూడాలి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989